(మొదటిపేజీ తరువాయి)



చేస్తున్నాం. ఒకవిధంగా యేసును గూర్చి ఆలోచిస్తే ఆయన సర్వలోకంలో 'మహిమోన్నతుని'గా అగుపిస్తారు. అదెట్లు? అన్న ప్రశ్నకు 'క్రీస్తుశకమే' జవాబు. ఆ విధంగా తన పేరును బట్టి చరిత్రను వ్రాయునట్లు చేసుకున్న విధానం 'మహిమోన్నతం'..అది చరిత్రకాధారం. ఆలోచించు వారెవరికైనా ఆశ్చర్యకరం. బైబిలు చరిత్రలో ఆధారాలు గల గ్రంథంగా గుర్తించబడింది. అట్టి బైబిలు ప్రభువును 'మహిమోన్నతుని'గా ఇస్తున్న సాక్ష్యాలు కోకొల్లలు. ఆయన కార్యాలను గూర్చి వ్రాయుటకు భూలోకమైన చాలదంటుంది బైబిలు. ఇది అక్షర సత్యమని ఎరుగని క్రైస్తవులుందురా? ఉండరు. కాబట్టి ఆయనను గూర్చి సంపూర్ణంగా 'బైబిలు ప్రకారం' ఎరుగుటకు ఇష్టపడువారే తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చగలరనే బైబిలుమాట నూటికి నూరుపాళ్ళూ అనుసరణీయమే. అలాంటివారికి మాత్రమే ఆయనను గూర్చి విశదమవుతుంది. ఆయన 'మహిమోన్నతత్వం' కనబడి రుజువు పర్చుకొంటుంది. **'ఆయనను గూర్చి చెప్పడం ప్రారంభించినప్పట్నుంచి లెక్కిస్తే ముగుయుటకు ఈ జీవితం చాలదేమోనని నాకు తోస్తుంది.'** అలా ప్రకటించు వారికి తగు సహాయం ప్రభువు దయచేస్తూనే ఉన్నారు. మనవలన ఆయన మహిమ పర్చబడాలి. ఆ మహిమకంటే ఆయనే ఉన్నతుడని లేఖనాల ప్రకారం ఆయనే కనబర్చుకోగలరు. కావున **'ఎవరైనా ప్రభువును మహిమపరుస్తూతామేదో ఆయనకు కీర్తి తెస్తున్నాం అని భావించరాదు. అట్లు భావించు వారెవరైనా ఉంటే వారు ప్రభువును గూర్చి సమగ్రావగాహన లేనివారేనని మనం సుళువుగా తెలుసుకోవచ్చు.'** అందువల్ల లోకంలో ఆయనను ప్రకటిస్తూ ఘనులుగా పిలువబడువారు ఆ ఘనత తమదికాదని ప్రభువుదని తక్షణం తెలుసుకోవాలి. ఆ మహిమను ఘనతను ప్రభువుకే ఆపాదించాలి.

సువార్తను ప్రకటించు వారెవరైనా.. 'వారిని గూర్చి వారు' ప్రకటించుకుంటే వినేవారెవ్వరు? వారి కుటుంబస్థులే వారి మాటలను వింటారన్న నమ్మకం కూడా అనేకుల్లో ఉండదని చెప్పొచ్చు. కాబట్టి ప్రకటించువారెవరైనా నేటికి కొన్నివేల సంవత్సరాల క్రితం వ్రాయబడిన లేఖనాలను మనం ప్రకటిస్తున్నామని గుర్తెరగాలి. ఆ లేఖనాలు ఇప్పటికీ కొత్తగా అనిపిస్తూ మనసుల్ని శాసిస్తున్నాయని ఎరుగుట మరి ముఖ్యం. ఆనాడే వ్రాయబడ్డ జ్ఞానం వారికెవరు నేర్పారు? వారిచే ఎవరు వ్రాయించారు? ఆలోచించండి!

ఒకప్పుడు లోకంలో గొప్ప జ్ఞానమనబడిన పుస్తకాలెన్నో తర్వాతి దినాల్లో వెలవెలబోవుట తెలిసిందే! నేడున్న శాస్త్రసాంకేతిక విజ్ఞానమటు వంటిది మరి. నేటి మానవ విజ్ఞానంలో ఒకనాడు గొప్ప గ్రంథాలుగా విలసిల్లినవెన్నో నేడు ప్రశ్నార్థకంగా మారుటా చూస్తున్నాం. కొట్టివేయ బడుటా చూస్తున్నాం. కాని బైబిలైతే నేటికీ తన ఉనికిని లోకానికి నిరూపిస్తూనే ఉందని గ్రహించ గలుగుతున్నాం. ఎందుకు బైబిలుకు అంతటి విశిష్టత అని అడిగితే అందున్న లేఖనాలు ఎన్నివేల సంవత్సరాల క్రిందటివైనా నేడున్న విజ్ఞానాన్ని అవి సవాలు చేసేవిగా కన్పించుటే అందుక్కారణం. నేడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో మనం తెలుసుకున్నవెన్నో ఆనాటిదినాల్లోనే ప్రభువు తనవారితో అలవోకగా మాట్లాడినట్లు మనం బైబిలు నందు కొత్త నిబంధనలో చూడగలం. ఆలాగుననే బైబిలు మొదటి భాగమైన పాత నిబంధనలలోనూ చూడగలం. మచ్చుకు కొన్ని చూద్దాం....

చంద్రుడు స్వయం ప్రకాశకుడు కాడని, సూర్యుని వెలుతురు గ్రహించి దానిని భూమిపైకి వెన్నెలలా పంపు అద్దంలాంటి వాడని శాస్త్రం ప్రకటించింది. దాన్ని బట్టి సూర్యుడు ప్రకాశించకపోతే చంద్రుని పని సరి అని తెలుసుకున్నాం.. రాత్రివేళ ప్రకాశంలేని చంద్రుని ఊహించండి! అంతా చీకటే కదా. ఈ విషయమై ప్రభువు ఏమంటున్నారో చూస్తే ఆశ్చర్యమే కలగాలి. ఎందుకంటే ప్రభువు అలా అని నేటికి వేలాది సంవత్సరాలు గడిచాయి. ప్రభువేమన్నారో చూద్దాం...

★ **చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతి ఇయ్యడు.**

ఆశ్చర్యం! ముమ్మాటికిని పైమాట ఆశ్చర్యకారణమే సుమా! 'ప్రభువైన యేసుక్రీస్తు తానే సృష్టికర్తనని పై లేఖనం ద్వారా చెప్పకనే చెప్పారని గ్రహించాలి. సృష్టించినవారే తాము సృష్టించిన వాటిని గూర్చి చెప్పగలరు. ఇతరులు చెప్పలేరు.' కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును సృష్టికర్తయని మనం భావించుట ముమ్మాటికి ఆశీర్వాదకరమే. ఇంకొకమాట చూద్దాం....

★ **నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగాగాని, నలుపుగాగాని చేయలేవు.**

నిజమే కదా! మానవవిజ్ఞానం ఎన్ని రకాల ఔషధాలు కనిపెట్టినా మన వెంట్రుకలను 'శాశ్వతంగా' నలుపుగాని తెలుపుగాని చేయలేకున్నాయి. ఎన్నో కనిపెట్టిన మనం ఈ మాత్రం కనిపెట్టలేమా అన్పించవచ్చు. కనిపెడతాం అనుమాట క్రైస్తవులు నమ్ముటకు ఆస్కారం లేదు. ఎందుకంటే మనం చేయలేమని ప్రభువు చెప్పారు కాబట్టి. ఆశ్చర్యకర విషయాలతో కూడిన శాస్త్రపరిజ్ఞానం నేడు ఎంత అభివృద్ధి చెందినా ఈ విషయంలో మాత్రం ఏమీచేయలేక చేతులెత్తేసినట్లు చూస్తున్నాం. ఇది కాదనలేని నిజం.శాశ్వతంగా వెంట్రుకలను తెలుపు, నలుపులోకి మార్చలేకున్నాం. ఎందుకంటే అలా మనం మార్చలేమన్న మాటలు ప్రభువు పలికారు కాబట్టి క్రైస్తవులకంత నమ్మకం. కాబట్టే సృష్టితోబాటు మానవుల్ని కూడా సృజించినవానిగా ఆయనను మనం నమ్ముతున్నాం. శరీరాన్ని చేసిన వానికేగా శరీరతత్వాన్ని గూర్చి తెలిసేదనే వాదననుబట్టి మానవుల్ని సృష్టించిన సృష్టికర్తగా ప్రభువైన యేసుక్రీస్తును ఘనపర్చుట మనకాశీర్వాదకారణం. ఎందుకంటే ఆయన మాటలు శాశ్వతమని ఆయనే స్వసాక్ష్యమిచ్చుకున్నారు.

★ **ఆకాశమును భూమియు గతించునుగాని నామాటలు ఏమాత్రమును గతింపవు**

మనప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మహిమకరంగా వర్ణించుటకు మనం ఏపాటివారం. ఆయన కృప లేనిదే మనమేమి చేయలేం. బైబిలునందు ఆయన ఎన్ని మహిమలు కనబర్చారో తెలియనివారంగాము. మనం ఆయనగూర్చి చేసిందేమైనా ఉందంటే అది ఆయన మనకోసం చేసిందాంట్లో అణువంతమాత్రమేనని గ్రహించుకుందాం అది మనకు మేలు!

ఆయన తన మహిమను మరెవరికిని ఇచ్చువారుకారు. మహిమా, ఘనతా ప్రభావములు ఆయనకే చెల్లును. మనం నిమిత్తమాత్రులం. ఆయనను గూర్చి లోకాన ప్రకటించుటకు ఆయనచే ఆజ్ఞను పొందిన వారం మాత్రమే. ఆయన జతపనివారం. అనేకులకు పరిచారకులం.

★ **నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను.**

ప్రభువుకోసం అది చేస్తున్నాం ఇదిచేస్తున్నాం మనంత గొప్పవారెవరూ లేరు అనుకుంటున్నారేమో! ఆయన తనకు మహిమ రావాలని మనచేత ఆ కార్యాలు చేయిస్తున్నారని గ్రహించుకుందాం. మనకే ఆ మహిమ అనుకుంటే అది అహంభావమే అవుతుంది సుమా! అటువంటివారు ప్రభువుచే మొత్తబడతారని లేఖనం స్పష్టంగా చెప్తుంది. జాగ్రత్తపడండి. మనం ప్రభువు పరిచర్యలో ఆయనచే వాడబడే సాధనాలమని గుర్తించుకుందాం. 'మహిమోన్నతుడైన' ప్రభువుకే మహిమ వచ్చేట్లు మన జీవితాలను మలచుకొంటూ సాగాలి. ప్రభువైన యేసుక్రీస్తు మనకటువంటి సహాయం దయచేస్తూనే ఉన్నారు... ఉంటారు.

★ **దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి. గనుక 'మనద్వారా' దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి.**

అన్నీ ఆయనవలనే మనలో జరుగుచున్నాయి కాబట్టి వాటితో మనం ఆయన కోసం చేసిందెంత? ఆయన మనయందు నిశ్చయం చేసినంతైనా మనం మన బ్రతుకుకాలంలో చేసి ముగించి ఆశీర్వదింపబడాలి. దేవుడు మనకట్టి సహాయం దయచేస్తూనే ఉన్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

*గమనిక* : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

# సంఘాల్లో స్త్రీలు బోధించరాదా?!

సంఘంలో స్త్రీలు బోధించుటను గురించి అనేక రకాల వాదాలున్నాయి. కొందరు బోధించొచ్చు అని, మరికొందరు బోధించరాదనీ వాదిస్తారు. దీనిపై ఓ సంపూర్ణ వివరణివ్వాలని మమ్మల్నిల్నెందరో కోరారు. అందుకు సంబంధించి ఇప్పట్నుంచి వరుస వివరణలుంటాయి. మీ స్పందనా 'క్రైస్తవనాడు'కు తెలుపుతూ వ్రాయండి. అవీ ప్రచురిస్తాం!

హైద్రాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న 'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్' వ్యవస్థాపకులైన డా.జాయ్ చెరియన్ 'మండుచున్న కాగడ (దేవుని పరిచర్యలో స్త్రీ)' అనే పుస్తకంలో పై అంశానికి సంబంధించింది వ్రాసారు. అది ఇక్కడిస్తున్నాం... చదివి మీ స్పందనా తెలపాలని కోరుతున్నాం. - ఎడిటర్

# సంఘములో స్త్రీలు మౌనముగా ఉండవలెనా?



డా.జాయ్ చెరియన్

'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్' వ్యవస్థాపకురాలు, (హైద్రాబాద్)

➤ **స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను అని పౌలు కొరింథీ సంఘమునకు వ్రాయుచున్నాడు (1కొరింథీ 14:34). దీని అర్థమేమిటి?**

ఈ మాటలు నేర్చుకొనే స్త్రీలను గురించి పౌలు వ్రాసాడు. 35వ వచనములో **'వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల ఇంట తమ తమ భర్తల నడుగవలెను'**. అని పౌలు వ్రాయుచున్నాడు.

వరకట్నము కొరకు వేధించే భర్తలు కూడ కలరు. ఇట్టి వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొనిన స్త్రీలు మన దేశములో ఎందరో? అందుచే నేర్చుకొనే స్థాయిలో ఉన్న స్త్రీలు ఏమైనా నేర్చుకొనగోరిన యెడల (1కొరింథీ 14:35) నేర్పులేని భర్తల యొద్ద ఏమియు నేర్చుకోజాలరు. పిలాతుకు శ్రేష్ఠమైన సలహా నేర్పిన పిలాతు భార్య అంధకారములో ఒక నక్షత్రముగా ప్రకాశించుట లేదా? ఒకరి నుండి ఒకరము నేర్చుకొనవలసి ఉన్నదని పౌలు అంటున్నాడు గదా?

కనుక... **'వారు (స్త్రీలు) ఏమైనను నేర్చుకొనగోరిన యెడల, ఇంట తమ భర్తలను అడుగవలెను'** - అని వ్రాయబడినపుడు, ఈ మాటలు

అ) నేర్పు పొందిన స్త్రీలకు చెందినది కాదు.

ఆ) నేర్పు లేని భర్తలు తమ తమ భార్యలకు ఏమియు నేర్పజాలరు అనియు మనము గ్రహించవలెను.

అందుచే 'స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను'. అను మాటలు కేవలము నేర్పులేని స్త్రీలకు చెందినది అని గ్రహించాలి.

➤ **1కొరింథీ. 14:35 నందు పౌలు కొరింథీ సంఘమునకు.. 'వారు (స్త్రీలు) ఏమైనను నేర్చుకొనగోరిన యెడల, ఇంట తమ తమ భర్తలను అడుగవలెను.' అని వ్రాయుచున్నాడు. దీని భావమేమిటి?**

ఇంట తమ తమ భర్తలను అడుగవలెను అని పౌలు వ్రాయుచున్నాడు. సంఘమునందు మీ భర్తలను అడుగవద్దు అని దీని అర్థము. అనగా కొరింథీ సంఘములో స్త్రీలు తమ తమ భర్తల ప్రక్కనే కూర్చొనేవారు. ఎప్పుడు మాట్లాడే అలవాటు కలిగి స్త్రీలు తమ తమ భర్తల ప్రక్కనే కూర్చుండుటచే ఇక సంఘమునందు కూడ భర్తతో మాటలాడుతూ ఉండేవారు. వీరు నేర్చుకునే స్థాయిలో ఉన్న స్త్రీలు (1కొరింథీ. 14:35). ఇట్టివారు సంఘము నందు శ్రద్ధతోను, భక్తితోను కూర్చోవాలి. అశ్రద్ధతో అజ్ఞానియైన ఒక స్త్రీ (నేర్చుకునే స్త్రీ) తన భర్తతో మాటలాడునపుడు అందరు ఆమె వైపు చూస్తారు. శ్రద్ధ మరియు భక్తిలేని ఈ స్త్రీని అందరు చూచునపుడు అది ఆమెకు అవమానముగా ఉండును. (1కొరింథీ. 14:35)

➤ **సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము అని పౌలు వ్రాయుచున్నాడు (1కొరింథీ. 14:35) దీని అర్థమేమిటి?**

సంఘములో స్త్రీలు ప్రార్థించకూడదనియు లేక ప్రవచించకూడదనియు, దేవుడు చేసిన మేళ్లను (సాక్ష్యములను) చెప్పకూడదనియు, స్తుతి ఆరాధనలో దేవుని స్తుతించవద్దనియు, పాటలు పాడకూడదనియు దీని అర్థము కాదు. వీటిని గురించి పౌలు వ్రాయలేదు. పురుషులు మరియు స్త్రీలు ప్రార్థించు క్రమమును మరియు ప్రవచించు క్రమమును ఇదే పత్రికలో వ్రాయుచున్నాడు (1కొరింథీ. 11:4-5). కనుక పురుషులు ప్రార్థించవచ్చును, ప్రవచించవచ్చును మరియు స్త్రీలు కూడ ప్రార్థించవచ్చును (డెక్స్ బైబిలు పేజి 187 -కాలమ్ 4జి, హెచ్ చూడండి). సంఘములో స్త్రీ దేవుని వాక్యమును బోధించకూడదని పౌలు వ్రాయలేదు. కాని మాటలాడ కూడదని వ్రాశాడు. స్త్రీలు సంఘములో అశ్రద్ధతో కూర్చొని కేవలము తమ భర్తలతో అలవాటు ప్రకారము మాటలాడుట అవమానము అని పౌలు భావము.

➤ **కొరింథీ సంఘములో స్త్రీలు మాటలాడువారా?**

అవును, కొరింథీ సంఘములో స్త్రీలు మాటలాడు అలవాటు కలిగియున్నారు. అందుచేత మాటలాడుటకు వారికి సెలవు లేదు అని పౌలు వ్రాశాడు (1కొరింథీ. 14:34). కొందరు స్త్రీలు, మాటలు, మాటలు, మాటలు ఎప్పుడూ మాటలాడు అలవాటు కలిగి ఉంటారు. ఇట్టి వారిని గురించి **'మాటలాడుటకు వారికి (స్త్రీలకు సంఘములో) సెలవు లేదు.'** అని వ్రాయుచున్నాడు. -(1కొరింథీ. 14:34)

మాటలు + ఆట = మాటల ఆట = మాటలాడుట.

స్త్రీలు సంఘములో మాటలాడుటను మాని శ్రద్ధతోను, భక్తితోను ఆరాధనలో పాల్గొనవలయును.

➤ **నేర్పు పొందిన స్త్రీలు బైబిలులో ఎవరైనా ఉన్నారా? ఒక పేరు చెప్పండి.**

క్రొత్త నిబంధనలో ప్రిస్కిల్ల వేద గ్రంథమునందు నేర్పు పొందిన స్త్రీ. ఈమె తన భర్తతో కూడ కలసి విద్వాంసుడును, లేఖనముల యందు ప్రవీణుడునగు అపొల్లో అను యూదునికి దేవుని మార్గము మరి పూర్తిగా విశదపరచెను. అనగా ఈమె నేర్చుకొనే స్త్రీ కాదు. ఈమె నేర్పు పొందిన స్త్రీ. వేద విద్వాంసులకు వేద ప్రవీణులకు వేదమును నేర్పించు స్త్రీ. (అపొ.కా.18:4-26)

➤ **పురుషుడు స్త్రీ యొద్ద ఏమైన నేర్చుకోదగునా?**

కొన్ని కుటుంబాలలో స్త్రీ విశ్వాసియైయుండి భర్త అవిశ్వాసియైయుండు పరిస్థితులు సహజముగా కనబడుతాయి (1కొరింథీ.7:13-14). ఇట్టి స్త్రీ తన భర్త దగ్గర నేర్చుకోదగ్గ ఆత్మీయ సత్యములు ఏమియు ఉండవు. ఇట్టి పరిస్థితులలో అవిశ్వాసియైన భర్త విశ్వాసియైన భార్యను బట్టి పరిశుద్ధ పరచబడును.

(ఇంకావుంది)

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 8 సంచిక : 5 & 6 అక్టోబర్ 16-31 & 1-15 నవంబర్ 2013




## ఏలేదెవరు?

ప్రపంచ చరిత్రలో ప్రజల్ని ఏలిన రాజులెందరో కన్పడతారు. రాజరికాలు అంతరించి ప్రజాస్వామ్యం ఏర్పడిన దగ్గర్నుంచి ప్రజలే ప్రభువులు. ఇప్పటికి కొన్ని దేశాల్లో రాజరికాలున్నా వారు కూడా ఆధ్యాత్మికవేత్తల సలహా సంప్రదింపులతోనే ఆయా దేశాలను ఏలుట చూస్తున్నాం. ఏలికల్లో సద్గుణాలు, దుర్గుణాలు కలవారిని గురించి కూడా చదివాం.. వింటున్నాం. వారి ప్రభావం వారిచే ఏలబడిన ప్రజలపైబడి చరిత్రలో లిఖించబడ్డాయి, ఏదేమైనా జరిగిందాన్ని బట్టి ఇకపై జరగాల్సిన వాటి ద్వారా మేలుకలిగేట్లు చూచుకొనుటే పాలకుల లక్ష్యం. దాన్నెందరో తూచ తప్పక నెరవేర్చుటకు ప్రయత్నిస్తుంటారు. అందు సఫలం అయ్యేది కొందరే! విఫలం అయ్యేవారే ఎక్కువగా కన్పడతారు. ప్రతి సత్కార్యానికి అడ్డంకులుండకమానవు. అయినా ముస్ముందుకు దూసుకెళ్లే వారే విజయులౌతారు. ఆధ్యాత్మికులైతే.. దేవుడు తోడున్న వారికి విజయాలు దక్కుట సులువంటారు. భక్తి అనేది పరవశింపజేస్తుంది. ఇతరుల కోసం ఆలోచింపజేస్తుంది. ఆందుకోసం తమకున్నది పోతున్నా సంతోషిస్తుంది. తద్వారా మరింత పొందుతుంది. ఆధ్యాత్మికత కలిగి పాలించిన వారే అత్యధికంగా ప్రజల మన్ననలను పొందినట్లు చూడగలం. నేటికైనా ఏనాటికైనా అదే నిజం. పాలకుల్లో నామకార్థమైన భక్తిగలవారు ఎక్కువ కాలం మనజాలరు. 'నిజమైన భక్తి'గల వారెప్పుడూ తొట్రిల్లరు. ప్రజాభిమానాలకు దూరమవరు. అందుకు రుజువులెన్నో కన్పడతాయంటారు చరిత్రను తిరగేస్తే! కడవరకు ప్రజాభిమానం పొంది స్థిరమైన పాలనతో ప్రజల్ని ఏలాలంటే ముందుగా అట్టివారిని దేవుడు ఏలాలి. ఇది 'సత్యము' చేప్పే సంగతి. ఈ సత్యాన్ని అందరికీ చేరవేయుటలోనే మన జీవితాలు సార్థకమౌతాయన్నది 'సత్యము' ఎరిగిన క్రైస్తవుల బోధ. క్రైస్తవులైన వారందరిపైనా అట్టి బాధ్యత ఉంది. అందుకోసం మనకున్నదేంపోయినా పర్వాలేదు. ఉన్నదంతా దేవుడిచ్చిందేగదా. దేవుడే మన ఏలికని ఎలుగెత్తి చాటాలి. అందర్నీ ఆయనే ఏలాలి అన్న ఆలోచన కల్పించాలి.

యెహోవాయే నిరంతరమును ఏలువాడు అని ప్రకటించుటలోనే ఆనందించాలి. అనేకులకు ఆశీర్వాదకారకులుగా ఉండాలి. ఏమంటారు?!



★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శనగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. IFSC Code : ANDB0001396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.


★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

## మనిషి పుట్టుక కోతినుండా?

ఇప్పటి వరకు ప్రపంచంలో జరిగిన పరిశోధనల్లో ముఖ్యమైన వివాదాస్పద పరిశోధన 'మనిషి కోతినుండి పుట్టాడని'. దీనిని ప్రతిపాదించినది డార్విన్ అని మనకు తెలిసిందే. డార్విన్ ప్రతిపాదించిన ఈ సిద్ధాంతాన్ని కొంతమంది తప్పని, మరికొందరు నిజమని చెప్పుట వింటున్నాం. కొంతమంది పరిశోధకులు ఈ ప్రతిపాదనను మొదట్లో అంగీకరించక పోయినా, కాలక్రమేనా అంగీకరించారు. ఆ పద్దతుల్లో మరికొన్ని పరిశోధనలు చేసి వాటిని బలపరిచినవారు ఉన్నారు. గాని ఇప్పటి వరకు మనిషి పుట్టుక ఎలా జరిగిందనే అంశంపై పరిశోధనలు జరుగుతునే ఉం టున్నాయి. ఈ మధ్యే శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలో తెలిసిన విషయమేంటంటే మనిషి పుట్టుక కోతినుంచి కాదని! ఆ వివరణేంటో ఒకసారి చూద్దాం....

44 లక్షల సంవత్సరాల పురాతనమైన మానవ అస్తిపంజరాన్ని కనుగొనటంతో ఇప్పటి ఇథియోపియాలో ఆకాలంలోనే ఆదిమానవులు సంచరించారని పరి శోధకులు విశ్వసిస్తున్నారట. ఇప్పటి వరకు దొరికిన ఆధారలతో మానవ పరిణామ సిద్ధాంతాలన్నింటినీ తిరగరాయాల్సి ఉం టుందని కెంట్ యూనివర్సిటీకి చెందిన ప్రముఖ ఆంత్రపాలజిస్ట్ సీ ఒవెన్ లవ్‌జోయ్ అన్నారు. ప్రస్తుతం దొరికిన అస్తిపంజరం చింపాజీలకు, మానవులకు మూలమైన జీవి కాదని చెబుతున్నారు. అందువల్ల మానవులు ఎవరి నుంచి ఉద్భవించారో తెలుసుకోవడానికి ఇది ఒక ఆధారం కావచ్చునని భావిస్తునష్ట్రారు. ప్రస్తుతం ఉన్న ఏప్‌లు, మానవులు దాదాపు 60 లక్షల సంవత్సరాల క్రితమే పుట్టి ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. మానవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన డార్విన్ కూడా మానవులకు, ఏప్‌లకు ఉన్న ఉమ్మడి మూలాల గురించి స్పష్టంగా చెప్పలేదు. చూసారా మనిషిమీద జరుగుతున్న ఈ సుదీర్ఘ పరిశోధనలో నిజాన్ని కనుక్కోలేకపోయారు గాని దొరికిన అస్తిపంజారాలపై పరిశోధనలు చేసి ఎవరికి తోచినట్లు వారు వివరిస్తున్నారు. అంటే మనిషి అంత కష్టపడి ఎక్కడికెక్కడికో వెళ్లి పరిశోధనలు చేస్తూ వాటి ద్వారా కనుగొన్న విషయాలే రోజుకొక నిజాన్ని చెబుతున్నాయి! స్థిరమైన మాట ఏ ఒక్కరూ చెప్ప లేకపోతున్నారు. వారు చేసిన పరిశోధనలు వారకే నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. కాలాలు మారుతున్న కొలది కొత్త కొత్త సిద్ధాంతాలు, ప్రతిపాదనలు వస్తున్నాయి, వస్తూనే ఉంటాయి. అవైనా స్థిరంగా ఉంటాయా అంటే వాటికి కూడా విశ్వసనీయత ఉండకపోవచ్చని భావించే అవకాశమే ఎక్కువ మేథావులుగా పరిగణింపబడే శాస్త్రజ్ఞుల మాటల్లోనే ఇన్ని మార్పులుంటే ఇక సామాన్యుల మాటలు ఎలా నమ్మగలం? ఈ విషయమై బైబిలునందు ఉన్న చక్కని వివరణ చూసి దేవుని మహిమపరుద్దాం.

**★ మనుష్యులను నమ్ముకొనుటకంటే యెహోవాను ఆశ్రయించుట మేలు**

చూసారా! మనుష్యులను నమ్ముటకంటే దేవున్ని నమ్మటమే మేలని బైబిలు సాక్ష్యమిస్తుంది. ఎందుకంటే "దేవునిది ఒకే మాట' ఆయనెన్నడూ మాట మార్చని వారు. ఆయన వాక్యమే సత్యము. నాటినుండి ఏనాటి వారకైనా మార్పు లేనిదావాక్యమే సుమా! అలాగే దేవుడు మాటిస్తే ఆమాట మరెప్పటికి మాట తప్పనివారు. కాబట్టి లేఖన సత్యమేమంటుందో చూద్దాం.

**★ దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను**


చదివారుగా! దేవుడు ఎంత స్పష్టంగా సామాన్యులకు సహితం అర్థమైయేట్లు వ్రాయించారో. శాస్త్రవేత్తలు ఎన్ని పరిశోధనలు చేసినా ఎంత ప్రయాసపడినా చివరకు దేవుని మాటకే రాకతప్పదు. ఈ విషయం ఇప్పటికే అనేకమైన వాటి విషయాల్లో నిరూపణయింది. ఎందుకంటే ఆ దేవుడు చేసిన వారే కదా వీరంతా. దేవుని జ్ఞానాన్ని, ఔన్నత్యాన్ని నిరూపించుటకు ఇలాంటి పరిశోధనలు జరుగుతూనే ఉంటాయి, ఉం డాలి కూడా. అప్పుడే దేవుని మాటలు ఎంత నిజమో లోకానికి వెల్లడవుతాయి. వారి పరి శోధనలు బట్టి బైబిల్లో ఉన్న లేఖనాలు నిరూపించుటకే వాటన్నింటిని దేవుడు వారికి బయల్పరుస్తున్నారని మనం గ్రహించాలి. బయల్పడుతున్న విషయాల్ని బట్టి బైబిలు దేవుని జ్ఞానగ్రంథమని అందరూ గ్రహిం చుటకు అవకాశముంది. కాబట్టి లేఖనాల్ని మనం ప్రకటించాలి. తద్వారా బైబిలు మత గ్రంథం కాదని, దేవుని జ్ఞానాన్ని తెలిపే దివ్య గ్రంథమని భావించగలరు. తద్వారానే మన మంతా దేవునికి మహిమను తీసుకురావాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?!*** **:** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.


*డి.డి లు/ఎం.ఓ లు పంపవలసిన చిరునామా:* POST BOX NO. : 2, OLD DAIRY FARM POST ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.

***Head Office*** **:** Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.
9346960601, 9490266640
christavanaadu1@yahoo.co.in / christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
అభినందనలు

రెవ.రత్నం ఫ్రాన్సిస్
జీసస్ పవర్ ఆఫ్ ప్రేయర్ టవర్
విజయవాడ

8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
శుభాకాంక్షలు..!

బ్రదర్ కె.యు.ఎమ్ ఆచారి
బి.ఎ.(పాలిటిక్స్)
జనరల్ సెక్రటరి : డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ - బి సి సెల్
ప్రెసిడెంట్ : కారుణ్య వెల్ఫేర్ సొసైటీ, దయాల్‌నగర్, గాజువాక, విశాఖ - 44

8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు...

అభినందనలు
బ్రదర్
దేవసహాయం
విశాఖపట్నం

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ మన కాలిగోళ్లకంటే చేతిగోళ్ళు నాలుగురెట్లు వేగంగా పెరుగుతాయి.





❖ ఆరు నుంచి ఎనిమిది వారాలు వచ్చేదాకా శిశువులకు కన్నీరు ఉత్పత్తి కాదు.

❖ జిరాఫీలు దగ్గలేవు.

❖ తుమ్ము గంటకు వంద మైళ్లు వేగంతో ప్రయాణిస్తుంది.

❖ అన్ని దేశాలకంటే డెన్మార్క్ జెండా ప్రాచీనమైంది. ఇది 1219 నుంచీ వాడుకలో ఉంది.



❖ రెండో ప్రపంచయుద్ధంలో సైనికులు, సాధారణ పౌరులు కలిపి ఆరుకోట్లకుపైగా మరణించారు.

❖ పసిఫిక్ మహాసముద్రం కంటే అట్లాంటిక్ మహాసముద్రంలోని నీరు ఉప్పగా ఉంటుంది.

❖ నాలుగువేల ఏళ్ల క్రితం ఈజిప్టులో పిల్లిని చంపినవారికి మరణశిక్ష విధించేవారట.

❖ ఆరు మైళ్ల దూరంలోని దుర్గంధాన్ని కూడా ఆవులు గుర్తిస్తాయి.

❖ ఎండకు చర్మం కమిలిపోవడమన్నది (సన్‌బర్న్) మనుషుల్లోనూ, పందుల్లోనేనట.

❖ పళ్లల్లో అత్యధిక శక్తినిచ్చేది 'అవొకాడో'. ఈ పండు 100 గ్రాములకు సుమారు 190 కిలో క్యాలరీల శక్తినిస్తుంది.



❖ నిద్రిస్తున్నప్పుడు మనం వాసన పీల్చలేం.



❖ కనురెప్పల మీది వెంట్రుకల జీవితకాలం ఐదు నెలలు.

❖ స్టాంపును అతికించడానికి నాలికతో తడిపిన ప్రతిసారీ క్యాలరీలో పదోవంతు శక్తి ఖర్చవుతుంది.

❖ ఈఫిల్ టవర్ పైకొనకు ఎక్కడానికి 1665 మెట్లున్నాయి.




## లోకోక్తి

➤ పిల్లల్లో ఏదైనా మార్పుతీసుకురావాలంటే అది పెద్దలను కూడా మార్చగలదా లేదా అని పరిశీలించుకోవాలి. - కార్ల్ జంగ్

# ఉపవాస ప్రార్థన ఉజ్జీవ కూడికలు







రెవ.ఎన్.పాల్‌రత్నం ఫౌండర్, ప్రెసిడెంట్‌గానున్న 'జీసస్ లైవ్స్ మినిస్ట్రీస్' ద్వారా చేసిన సేవలు 27సంవత్సరాలు దాటాయి. ఆ సందర్భంగా 'ఉపవాస ఉజ్జీవ కూడికలు' జరిపారు. సెయింట్ లూక్స్ నర్సింగ్ కాలేజి క్యాంపస్ 'ప్రామిస్డ్‌ల్యాండ్' అందుకు వేదికైంది. ఈ సందర్భంలో ముఖ్య ప్రసంగాలకు రెవ.డి.ఎస్.ఎన్.రాజు, బ్రదర్ వి.యస్.ప్రసాద్ తదితరులు విచ్చేసారు. క్రీ.శ.1986 నుంచి రెవ.ఎన్.పాల్‌రత్నం దంపతులు సేవలకు అక్షర సాక్ష్యంగా 'ఎ జర్నీ ఇన్ గాడ్స్ మినిస్ట్రీస్' అన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. అందు రెవ.ఎస్.పాల్‌రత్నం చేసిన సేవలను గురించి, ప్రముఖుల అభినందనలు ప్రచురించారు.

## టిప్స్

❑ వెన్న కరిగించేటప్పుడు అందులో కల్లుప్పు రెండు పలుకులు వేయండి... నెయ్యి పూసల్లా మృదువుగా వస్తుంది. కరివేపాకు వేస్తే సువాసన వస్తుంది. నాలుగు మెంతి గింజలు వేస్తే ఎక్కువకాలం తాజాగా ఉంటుంది.

❑ చంటిపిల్లలకు మామూలు నీరు తాగితే జలుబు చేసే అవకాశం ఉంది. కాబట్టి ఎండు ఖర్జూరం పళ్ళను కొన్నిటిని నీళ్ళలో నానవేసి ఆ నీటిని పడితే దాహం తీరుతుంది.

❑ పచ్చి కొబ్బరి చిప్పలు లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తుంటే వారం రోజుల వరకు నిల్వ ఉంటాయి.

# తెలివితేటలకు చేపలే మందు!



మెదడు చురుగ్గా పనిచేయడానికి చేపలనుంచి అందే విటమిన్-డి ఎంతో సహకరిస్తుందంటున్నాయి తాజా అధ్యయనాలు. అందుకే చేపలను తరచూ ఆహారంలో చేర్చుకోవడంవల్ల బుద్ధి వికసిస్తుందని అధ్యయనం నిర్వహించిన శాస్త్రవేత్తలు అంటున్నారు. నలభైఏళ్లు దాటిన 3000 మందిపై జరిపిన పరిశోధనలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. నడివయసులో వచ్చే మతిమరుపును నివారించడంలోనూ చేపలు ఎంతో కీలక పాత్ర వహించడం విశేషమని మాంచెస్టర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు 'డేవిడ్‌లీ' అంటున్నారు. దీన్నిబట్టి ప్రభువైన యేసు తన్ను వెంబడించేవారికి చేపలతోనే భోజనం పెట్టినట్లు బైబిల్లో చదువుతున్నప్పుడు క్రైస్తవులకెంతో సంతోషం కలుగుతుంది.

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

## చాకిరేవు

-ఎడిటర్

# క్రైస్తవ ముసుగులో... 'మంత్రగాళ్లు'!

★ మంత్ర'ప్రయోగపు' కొడుకులారా, 'వ్యభిచార' సంతానమా, 'వేశ్యా'సంతానమా, మీరిక్కడికి రండి. మీరెవని 'ఎగతాళి' చేయుచున్నారు? ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు? మీరు 'తిరుగుబాటు' చేయువారును 'అబద్ధికులును' కారా?

చదువబడిన వాక్యంలో తిట్లు నేడనేకమంది బోధకులకు సరిపోతాయి. క్రైస్తవముసుగులో రకరకాల గారఢీలు చేస్తున్న బోధకులెక్కువైపోతున్నారు. వారి హంగు ఆర్భాటాలు చూచి అమాయకులెందరో మోసానికి గురౌతున్నారు. 'వాక్యంలో' పట్టులేక బైబిలును సరిగా చదవకపోవుటే అందుక్కారణం. ఇది అక్షర సత్యం. ఆత్మీయ నిజం. అనేకమంది గారఢీ సీవోన్ల అవతారమెత్తుతున్నారు. స్వస్థతావరంగలవారేనంటూ డబ్బాలు కొట్టుకుంటున్నారు. వారి భజనపరులు ఆ విషయానికి మరింత ప్రచారం కల్పిస్తుంటారు. తద్వారా జనమే జనం. వారి సభలకు వేలం వెర్రిగా పరుగెడుతుంటారు. నిజానికి వారికి జరిగేది ఏదీ ఉండదన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. ఓ రకంగా చాలెంజ్‌కూడాను.

కొబ్బరి నూనె సీసాల వ్యాపారంలో లక్షలాది రూపాయలు సంపాదన అట్టి 'మంత్రగాళ్ల'కు చేరుతుంది. రూమాళ్ల రూపాన తెల్లని గుడ్డలు అమ్ముతూ లక్షలు సంపాదించేస్తున్నారు. ఇవన్నీ సామాన్య, దీర్ఘకాల, భయంకర రోగాల్ని సహితం తగ్గించేస్తాయంటూ ప్రగల్భాలు పలుకుతుంటారు ఆయా బోధకులు, వారి చెంచా గాళ్లు. అయితే స్వస్థతకు 'క్రైస్తవనాడు' వ్యతిరేకమా? అట్లనుకోకండి. క్రైస్తవులే కాదుగాని ఆస్తికులైన ఇతరులూ దేవుడు బాగుచేస్తారని నమ్ముతారు. బాగవకపోతే క్రైస్తవులు దేవున్ని విడిచేస్తారా? క్రైస్తవులు దేవున్నుంచి కోరేది స్వస్థతా? లేక రక్షణా? యేసు రక్షకుడని వ్రాయబడింది. **ఆ రక్షణలో మనముంటేచాలు. మనకన్నీ వాటంతటవేవస్తాయి. దేవున్ని బైబిలు ద్వారా ఎరుగుతూ దాన్ని ఆచరణలో చూపితే చాలు. అన్నీ అడక్కుండానే ఇచ్చేదేవున్నే మనం కలిగున్నాం. మోసగాళ్ల, మంత్రగాళ్ల బారినపడి కుదేలు అవనవసరం లేదు.**

క్రైస్తవం పేరట మంత్ర తంత్ర గారఢీ విద్యలవంటి లేని వాటితో పబ్బంగడుపుకునే ప్రతి వారూ పై వాక్యంలో వ్రాయబడినట్లు 'మంత్రప్రయోగపు కొడుకులే'! 'వ్యభిచార' సంతానమే. 'వేశ్య' సంతానమే. అందెట్టి సందేహంలేదన్నది బైబిలు పండితుల వ్యాఖ్యానం. వారందరూ వాక్య వ్యతిరేకులు. అనగా 'తిరుగుబాటు' చేయువారు. సత్యాన్ని అసత్యంగా బోధిస్తూ కోట్లకు పడగలెత్తుతున్న 'అబద్ధికులు'. వారి బ్రతుకులు కడకు నికృష్టంగానే ముగుస్తాయి. ఆ తర్వాత నరకమే వారిచోటు.

యేసుక్రీస్తును వెంబడించక వారినే గుడ్డిగా అనుసరించేవారి గతీ కడకు అలాగే ఉంటుందన్న వాక్యాసక్తి పరుల మాటలు కాస్త చెవిన పెట్టాలని కోరుతున్నాం. దేవుడిచ్చేవి కోరక, దేవున్నే కోరేవారే ధన్యులు. 'క్రైస్తవనాడు' పాఠకులు అట్టివారే కావాలన్నది మా ఆశ. అందుకే మా ఈ 'ఆరాటం'. వాక్యం కోసం మా 'పోరాటం'. మరింత వివరణకై మీ సందేహాలు వ్రాయండి. మరనేకులకు ఈ విషయాలు తెలపండి.

లోకస్థులు మనల్ని కూడా మూఢభక్తి పరులమనరాదు. మూఢభక్తి ఎవరికీ మేలుచేయదు. లోకాన విజ్ఞులూ దాన్ని ఒప్పరు. మన భక్తి వాక్యానుసారమైనదై ఉండాలి. ఆ 'వాక్యం వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును' అన్నది మన కుటుంబాల ద్వారా జరగాలి. అట్టివారే దేవునికిష్టులు. వాక్యాన్నే నమ్మండి. మోసగాళ్లనుకాదు. వాక్యాన్ని కూడా తమ 'చేష్టలకు' అనుకూలంగా మార్చుకున్న / కుంటున్న వారిని సమాజానికి బాహాటంగా పట్టి అప్పగించాలి. క్రైస్తవంలో అట్టి మూఢాచారాలులేవని నిరూపించాలి. అందుకు వాక్యం నేర్చుకొనుట తప్పనిసరి. మరిన్ని 'సత్యసంబంధ' వివరణలకై 'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించాలని కోరుతున్నాం.

## టిప్స్

✻ కిటికీలు, గోడలపై ఉన్న క్రేయాన్ గీతలు తొలగిపోవాలంటే.. వాటిపై టూత్‌పేస్ట్ రుద్ది, పొడివస్త్రంతో నెమ్మదిగా తుడిచి చూడండి.

✻ గాజు వస్తువులు కొత్తవాటిలా కన్పించాలంటే.. గోరువెచ్చని నీటిలో కొంచెం మొక్కజొన్న పిండి వేసి ఆ వస్తువులను పావుగంట నానబెట్టి ఆ తరువాత పొడివస్త్రంతో తుడవాలి.

✻ ఉల్లిపాయ, వెల్లుల్లి తరగగానే చేతుల్ని వంట సోడాతో శుభ్రంచేసుకొంటే.. ఆ పదార్థాల తాలూకు వాసన రాదు.

✻ మార్బుల్ నేల అందంగా మెరవాలంటే.. నీటితో తుడిచే ముందు కాస్త బోరిక్ పొడి చల్లి చూడండి.

✻ టమాటాలను వండటానికి ముందు పదినిమిషాల పాటు వేడి నీటిలో నానబెడితే.. వంటకాలు రుచిగా ఉంటాయి.

✻ చెక్క ఉపరితలం మీద గీతలు పడితే.. ఆ ప్రాంతంలో మైనం రాయండి.

**దేవుడు మనకప్పగించిన పని సువార్త. అది నీవు చేస్తున్నావా? లేక నీవు ప్రార్థన మాత్రమే చేస్తూ దేవునికే పనిని అప్పగిస్తున్నావా? సువార్త అన్నది దేవుని పనిని మనం చేయుట. ప్రార్థన అన్నది దేవునికి మనం పనిని అప్పగించుట - వైకెయార్**

## ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలే గాని మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!


మన కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆయా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలానే ఆలోచించాలి! అలాగే బైబిల్లో తప్పులున్నాయని ఎవరైనా అంటే, వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. బైబిల్లో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు? బైబిలు చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. 'క్రైస్తవనాడు' పాఠకులు అలా కారాదనే మా ఆకాంక్ష. అందుకోసమే బైబిల్లో గల అనేక సంగతులను వివరించుటకై 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు 'క్రైస్తవనాడు' వెళ్తుంది. 'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి' అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. బైబిలు చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'. (చదవబడిన ఈ వివరణ 'క్రైస్తవనాడు' గతంలో ఇచ్చిందే.)

## విశాఖలో వెర్రోడు?!

ఇందుకు సంబంధించేట్లు ఈ మధ్యే విశాఖలో ఓ వ్యక్తిని గురించి కాపర్లు, విశ్వాసులు చర్చించుకుంటూ అతన్ని ముద్దుగా 'విశాఖలో వెర్రోడు?!' అని పిలుచుకుంటున్నారని తెలుస్తోంది. "అధికవిద్య 'వెర్రి'పట్టిస్తుందన్న" బైబిల్లో ఉన్న వాక్యాన్ని బట్టి ఆ పేరు అతనికి తగిందేననీ చెప్పుకుంటున్నారట. ఇంతకూ ఆవ్యక్తి ఎవరాయని మీరు తెలుసుకోవాలనుకుంటున్నారా? మీకే కాదు మాకూ తెల్సుకోవాలన్పించింది. ప్రయత్నించాం.. మొత్తానికి ఆనోటా ఈ నోటా మాకు చేరింది ఆయన 'గుండాబత్తిని దేవదానం' అని! అందుక్కారణమేంటన్నదాన్ని పరిశీలిస్తే ఆయన రాసిన 'ముస్లిం - క్రిస్టియన్ ప్రశ్నోత్తరాలు' అన్న పుస్తకం ఓ కారణమని తెలిసింది. ఆ పుస్తకంలో ముస్లిం గ్రంథమైన 'ఖురాను' పై అనేక అభియోగాలు తేవనిత్తినట్లు చెబుతున్నారు. దానివల్ల ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ వారు వివాదాలు రేపే అవకాశం లేకపోలేదనీ అంటున్నారు. ఆ పుస్తకంలో బైబిలుపై ముస్లింలు ప్రశ్నించినట్లున్న వాటిని ఏ ముస్లింలు అడిగారో 'గుండాబత్తిని' తెలియజేయలేదు. ఓ విధంగా ఆలోచిస్తే ఇంతకుముందు కూడా ఈయన రాసిన పుస్తకాలవల్ల గొడవలు జరిగినట్లే ఈసారి ముస్లింలతో జరగొచ్చన్న భయాన్ని ఆ పుస్తకం కల్గిస్తుందంటున్నారు. మేము వివరణ కోసం వారిలో కొందర్ని సంప్రదించేందుకు ప్రయత్నించాం గాని కుదర్లేదు. దీనిపై ఆయన లేక ఆయన శిష్యులు అన్పించుకుంటున్నవారుగాని స్పందిస్తే తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో మరింత వివరణతో వాటినీ ఇస్తాం. చదివి సత్యాసత్యాలేంటో ఎరగాలని పాఠకులను కోరుతున్నాం.

కొసమెరుపు : ఆ పుస్తకంలో ప్రశ్నలకు తగు జవాబీయక, బైబిల్లో తప్పులున్నట్లు ఈయన ఒప్పుకున్నట్లుందని క్రైస్తవుల్లో చర్చలు జరుగుతున్నట్లు వింటున్నాం.


# ఆంధ్రా వస్తున్న రెవ. జార్జ్ వెర్‌వెర్



ఆంధ్రాతో అనుబంధం కల్గిన జార్జ్ వెర్‌వర్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నారు. ముఖ్య నగరాల్లో కాపర్ల, లీడర్ల సదస్సుల్లో ప్రసంగించనున్నారు. సువార్త సభను తాడేపల్లిగూడెంలోను అలాగే నవంబర్ 24న హైద్రాబాద్ కల్వరి టెంపుల్‌లో ప్రసంగించనున్నారు. రెవ. జార్జ్ వెర్‌వర్ 'లోగోస్' తదితర షిప్పుల ద్వారా పుస్తకాలను విక్రయిస్తున్న సంగతి క్రైస్తవులెందరికో విదితమే.

23-11-13న విశాఖ వైయంసిఎలో కాపర్ల సదస్సు ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల వారికి ఇందు పాల్గొనే అవకాశముంది. నిర్వాహకులు అందర్నీ ఆహ్వానిస్తున్నారు. పర్యవేక్షకులు బిషప్ సుధాకర్ (ఎఐసిసి/ఓఎమ్)


# మరణపుటంచుల దాకా...!



గత నవంబర్ 20వ తేదీన 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చి' సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు అనూహ్యరీతిన యాక్సిడెంట్‌కు గురయ్యారు. సంఘ నిర్మాణంలో ఎంతో బిజీగా తిరుగుతున్న సమయాన అది జరగడం ఆయన్నెరిగిన వారినెంతో కలచివేసింది. ఇక సంఘస్తుల సంగతి చెప్పేదేముంది? కన్నీళ్ల పర్యంతమే అయ్యారు. అందరూ ప్రార్థించారు.. ప్రభువు స్వస్థపరచారు. ఎప్పటివలే కన్పడుతూ అందర్నీ చిరునవ్వుతో పలకరిస్తూ సంఘనిర్మాణం పూర్తిగావించారు.

## ఆహ్వానం..!

రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు తన్ను మరణం నుంచి రక్షించిన ప్రభువుని స్మరిస్తూ, యాక్సిడెంట్ అయిన గత నవంబర్ 20ని మరుగు చేసుకుంటూ ఈ నవంబర్ 20 తేదీన 'కృతజ్ఞతా కూటమి' సంఘంలోనే ఏర్పాటు చేస్తున్నారు. సంఘపెద్దలు, విశ్వాసులు మరియు పరిసర ప్రాంతీయులు అందరికీ ఆహ్వానం పలుకుతున్నారు.



# క్రైస్తవులదే కీలక పాత్ర! :

### బ్రదర్ కె.సుబ్బారెడ్డి

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను అవగాహన చేసుకుని మరింత జాగ్రత్తగా ముందుకెళ్లాల్సిన అవసరముందని క్రైస్తవనాయకు లకు హితవు పలికారు బ్రదర్ కోట సుబ్బారెడ్డి. ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే శక్తి క్రైస్తవ ఓట్లకుందని, క్రైస్తవులదే కీలక పాత్రని ఆయా పార్టీల నాయకులు ఎంత వేగంగా గుర్తిస్తే వారికంతగా మేలు జరుగుతుందన్నారు. ముఖ్య విభాగాల్లో క్రైస్తవ ప్రముఖులకు స్థానం కల్పించే పార్టీలకే మనుగడ ఉంటుందన్నారు. ఇప్పటికే కొన్ని పార్టీల వారు క్రైస్తవ నాయకుల్ని, సేవకుల్ని, అన్ని విధాల బలంగానున్న విశ్వాసుల్ని సంప్రదిస్తున్నట్లు వింటున్నామన్నారు. ఇది మంచి పరిణామమని దాన్ని క్రైస్తవులందరూ వినియోగించుకోవాలని తాను ఆశిస్తున్నానన్నారు.

## సియోల్ (సౌత్ కొరియా) బాప్టిస్ట్ చర్చి సభల్లో...

# శ్రీమతి ఆశా జాన్



***సియోల్, (సౌత్ కొరియా) :*** ABWA 12వ వార్షిక సభల్లో శ్రీమతి ఆశాజాన్ (విజయనగరం) పాల్గొన్నారు. ఈ సభలు అక్టోబరు 8 నుంచి 11 తేదీ వరకు జరిగాయి. 'యోన్‌సాయ్ బాప్టిస్ట్ చర్చి' వేదికగా సియోల్‌లో సభలు ఘనంగా నిర్వహించారని చెబుతున్నారు. ఇరవై దేశాల నుంచి వచ్చిన స్త్రీలు పాల్గొన్నారు. మన దేశం నుంచి 172 మంది స్త్రీలు వెళ్లారు. మన దేశ స్త్రీలు మొదటి సారిగా కార్యక్రమాన్ని నడిపించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీమతి ఆశాజాన్ జపాన్, మయన్మార్, ఫిలిప్పీన్స్ మిషనరీలను ఇంటర్వ్యూ చేసిన భాగ్యం కలిగినందుకు దేవునికే మహిమన్నారు. ఈ సభల్లోనే శ్రీమతి ఆశాజాన్ 'యెహోవా నా మొర లాలించెను' అన్న పాటకు చేసిన నృత్యం ఆహుతులకు సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తిందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగానున్న బాప్టిస్టు సంఘాల స్త్రీలు పాల్గొనే ఇటువంటి సభ మరోసారి క్రీ.శ.2018లో 'ఇండోనేషియా' దేశంలో జరగనుందని శ్రీమతి ఆశాజాన్ తెలిపారు. ప్రయాణం ఆద్యంతం ప్రభువు కృపలో ఆశీర్వాదకరంగా జరిగినందుకు దేవునికి కృతజ్ఞతాస్తోత్రము చెప్పారామె. తన్ను ఎంతగానో ప్రోత్సహిస్తున్న తన భర్త 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ మరియు సిమ్స్ ప్లాటినం చర్చి సభ్యులకు ఈ సందర్భంలో ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పాఠకులకో శుభవార్త..!
తెలంగాణ జిల్లాలకు మరింత అందుబాటులోకి రానుంది
మీ అభిమాన సంచలనాత్మక...
క్రైస్తవనాడు
CHRISTAVANAADU
వివరాలు వచ్చే పేపర్లో...!



### బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా' మీరింకనూ గ్రహింపకున్నారా?

మన ప్రభువైన యేసుక్రీస్తు మీరు చదువలేదా? అని ప్రశ్నించినట్లు బైబిల్లో చాలా చోట్ల చూడగలం. అలాగే 'మీరింకనూ గ్రహింపకున్నారా?' అనికూడా ఆయన అడిగినట్లు చూడగలం. ఆయన ప్రశ్నల్లోనున్న అంతరార్థాన్ని గ్రహించుటే మన ఆధ్యాత్మిక జీవితానికి చుక్కాని కావాలి. ఏదైనా చదివితేనే కదా గ్రహించగలం. అందువల్ల చదువుట ఎంత ముఖ్యమో దాన్ని గ్రహించుట అంతకన్నా ముఖ్యం. అపుడే ఎవరైనా దేవునిలో (వాక్యంలో) ఎదుగ గలరు. ఇంతకూ చదవడం లేక పఠనం అంటే ఏమిటి? మనకు తెలిసిన భాషలో మన చేతిలోనున్న పుస్తకం అక్షర, పదాల క్రమంచొప్పున చదువుకొంటూ ముగించుటేనా? అలా ఎన్నటికి కారాదు సుమా! అలా చదివి ముగించు వారికి దాన్లోగల విషయపరిజ్ఞానం అర్థంకాదని గ్రహించాలి. నేనెందుకు అలా అంటున్నానంటే... **మనలో అనేకులు నేను బైబిలును అన్నిసార్లు చదివాను, ఇన్ని సార్లు చదివాను అని చదివిన సంఖ్యలను గొప్పగా చెబుతుంటారు. ఇంకొందరైతే బైబిలును ఒక సంవత్సరంలో ముగించాలని చెబుతుంటారు. మరికొందరు నేను బైబిలును ఏయేటికాయేడు చదివి ముగించి మురుసటేడు క్రొత్త బైబిలు కొనుక్కొని అదీ అలాగే చదివి ముగిస్తానని గొప్పలు పోతుంటారు.** ఇటువంటివే కాక మరనేక విధాలా ఈ చదువుటను గూర్చి మీరూ వినే ఉంటారు. నేను విన్నదే కాక అనేకమంది నాకు ఇలాంటి విషయాలను గూర్చి తెలుపుతూ దేవుని జ్ఞానమును బట్టి వివరణ చెప్పరూ? అని అడిగారు. దాన్ని బట్టే ఈ వివరణ. అసలింతకూ చదువుట లేక పఠనం అంటే... ప్రముఖ తెలుగు పండిట్ డాక్టర్ ద్వా.నా. శాస్త్రి (డి.ఎస్.సి.2008) ఇచ్చిన వివరణ ఎలా ఉందో ఓసారి చూద్దాం. "పఠనం అంటే 'చదవడం' అని మాత్రమే కాదు. లిఖితరూపపదాలను చూసి వాగింద్రియాల సహాయంతో ఉచ్ఛరించి, భావాన్ని గ్రహించడాన్ని 'పఠనం' అంటారు". ఆయన ఇంకా ఏం చెప్పారంటే 'ఉత్తమ గ్రంథ పఠనం మనిషి మూర్తిమత్వానికి సహకరిస్తుంది. జ్ఞాన సంపద విస్తరించాలంటే 'పఠనం' తప్పదు. వెనుకటి తరం మనుషుల ఆలోచనలను భద్రపరచేది పుస్తకం. అందువల్ల లోకజ్ఞానం అలవడాలంటే 'పుస్తక పఠనం' అవశ్యం. లోకాన్ని చూడడానికి కన్ను ఎంత అవసరమో లోకజ్ఞానం పొందడానికి 'పఠనం' అంత అవసరమని గ్రహించాలి. ముందుగా ఉపాధ్యాయులకు నిత్య విద్యార్థిగా పఠనశక్తి ఉండాలి. లేకపోతే వారికి సమకాలీన స్పృహ ఉండదు'. మనం చదివింది గ్రహించాలని మనకు ప్రభువెప్పుడో చెప్పారు.

ప్రభువునందు ప్రియులకు! పఠనాన్ని గూర్చిన వివరణ ఆసాంతం చదివారని, గ్రహించారనే నా నమ్మిక. లోకజ్ఞాన సంబధ పుస్తకాలను గూర్చే అంత జాగ్రత్త తీసుకుంటే మరి దేవునిజ్ఞాన గ్రంథమని మనం చెప్పుకునే లేక చెబుతున్న బైబిలు పఠనాన్ని గూర్చి మరెంత జాగ్రత్తపడాలో మీరే ఆలోచించండి.

యేసుక్రీస్తు తన శిష్యులతోను, ఇతరులతోను పదేపదే 'మీరు చదువలేదా?' 'గ్రహింపకున్నారా?' అని ప్రశ్నించారంటే దానర్థం వారు చదలేదని కాదు సుమా! వారు చదివారు గాని ఆయా లేఖన భాగాల భావాన్ని గ్రహించలేదని మనమెరగాలి. కాబట్టి మనమైనా లేక **ఎవరైనా తామెన్ని సార్లు గ్రంథాన్ని చదివారన్నది ముఖ్యం కాదు. చదివిన దాన్ని, దాని భావాన్నిఎంతగా గ్రహించామన్నదే ప్రాముఖ్యం. కాబట్టి బైబిలును**

(మిగతా 10లో)

# ముత్యాల సరాలు | బాలల దినోత్సవం

ఈ నెల 14వ తేదీ జాతీయ బాలల దినోత్సవం. అది మన స్వతంత్ర భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం. ఆయన పిల్లల్ని అధికంగా ప్రేమించేవాడు. తన నివాసంలోని తోటలోకి, స్వతంత్రంగా ప్రవేశించవచ్చు. అందుకే మరణానంతరం, ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా పాటిస్తున్నాం. ఒకదేశ ప్రధానమంత్రికి ఎన్ని సమస్యలు! విపక్షాల నుండి ఎన్నో విమర్శలు, అందులోని దాస్యవిముక్తి తరువాత ఆధునికి భారత దేశానికి ప్రపంచంలో ఒక ప్రత్యేక స్థాయి కలిపించాలని కంకణం కట్టుకున్నవాడు. అయినా బాలలకు సమయం ఇచ్చేవాడు. ఎక్కువ మక్కువ. భావిపౌరులని వారిని ఎంతో ముద్దు చేసేవారు.

బాలలు ఆయనిన "చాచా" అంటారు. ఎందుకంటే గాంధీ "బాపు" గనుక. మహాత్ముడు తండ్రి అని, జవహర్‌లాల్ అంకుల్ అని, ఆత్మీయతతో కూడిన పిలుపులు, ఆటపాటలు, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్, పెయింటింగ్ వగైరా పోటీలతో ఆ రోజులను పాఠశాలల్లో నిర్వహించవచ్చు. నెహ్రూ తరువాత, అంత స్థాయి గల దేశాధినేతలలో బాలలను ప్రేమించినవాడు, వారి అపురూపమైన అభిప్రాయాలు ఆచరణ యోగ్యాలు అని వారిని ప్రేమించిన వారు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒక్కరే.

అసలు విషయానికి వద్దాం. యేసు ప్రభువుకు పిల్లలకు మధ్య ఉన్న ప్రేమానబంధాలను పురస్కరించుకొని, ఆధ్యాత్మిక సత్యాలు ఆవిష్కరించారు యేసుప్రభువు. పసిబాలల మనస్తత్వం ఉన్నవారే పరలోకానికి అర్హులు అనే సిద్ధాంతాన్ని సున్నితంగా, సునిశితంగా శిష్యులకు వివరించాడు యేసయ్య.

బాలలు సుభిక్షంగా ఉన్న దేశం త్వరితగతిని ప్రగతి సాగిస్తుంది. ఆ చైతన్య స్పృహతో నిద్రాణ స్థితి నుండి జాగృతమై, యేసు బాటలో పయనిస్తేనే బాలల దినోత్సవం సార్థకమవుతుంది. ఆ దిశగా మన టీచర్లు బాలలను, ప్రీచర్లు సంఘాలను నడిపిస్తారని ఆశించుదాం.

నిరీక్షణ
ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.
ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# పితరులు నేర్పిన పాఠాలు


బిషప్ ఎం. ఎ. పాల్

చరిత్ర పుటలను తిరగవేయగలిగితే ఇశ్రాయేలు ప్రజల మధ్య అద్భుత క్రియలను జరిగించింది దేవుడేనని రుజువు పరచబడినది.

దేవుడు ఎటువంటి కార్యములు చేయగలవాడో ఇశ్రాయేలీయులకు తెలియపరచడంలో గల దేవుని ఉద్దేశ్యమేదనగా ఈ విషయం తరము నుండి తరతరములకు వారు తెలియజేయాలనునదియే. ఒక తరము వారు దీనిని ఎరిగి లేక కొన్ని తరాలవరకు ఇది తెలుసుకొని తరువాత మరిచిపోవాలని కాదు గాని ప్రతి తరము వారు ఈ విషయమును ఎరిగియుండాలనునది దేవుని యొక్క అబీష్టమని కీర్తనాకారుడైన ఆసాపు కీర్తన 78లో తెలియజేస్తున్నాడు. ఇక్కడ ఒకసారి ఆసాపును గురించి వివరములు తెలుసుకొని ముందుకు వెళదాం. "ఆసాపు" అను మాటకు అర్థం "సేకరించువాడు". ఇతడు ఒక లేవీయుడు. యెహోవా మందిరమందు సంగీత సేవకొరకు దావీదు నియమించిన వారిలో "ఆసాపు" కూడా ఒక వ్యక్తియని 1 దినవృత్తాంతముల గ్రంథం 6వ వచనములో చూడగలం. అలాగే 2వ దిన.వృ. 29వ అధ్యాయం 30వ వచనం చూచినట్లయితే అతడు దీర్ఘదర్శియును, కీర్తనలు రచించువానిగాను ఉండుట గమనించగలము. (హిజ్కియా రాజ్యపాలనా కాలంలో రాజ ఉద్యానవలన సంరక్షకుడుగా ఉండెడివాడు - దాస్తావేజులు వ్రాయువాడు - 18:18)

77వ కీర్తన 1-3 వచనాలలో ''నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని, రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండా దాచబడియున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లకయున్నది. దేవుని జ్ఞాపకము చేసికొనినప్పుడు నేను నిట్టూర్పు విడుచుచున్నాను. నేను ధ్యానించునపుడు నా ఆత్మ కృంగిపోవుచున్నది, నీవు నా కన్నులు మూతపడనీయవు, నేను కలవరపడుచూ మాటలాడలేకయున్నాను'' అన్న వాక్యములో ఇతడెంత మనో వ్యాకులత చెందియున్నాడో గ్రహించగలం.

''తొల్లిటి దినములను, పూర్వకాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసుకొందును. హృదయమున ధ్యానించుకొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదికెను'' (కీర్తన 77:5,6). భారభరితమైన హృదయం కలిగియున్న కీర్తనాకారుడైన ఆసాపు ఎవరి దగ్గరనుండీ ఆదరణ పొందుటకు ఇష్టపడలేదు గాని, దేవుడు ఆయా సమయాలలో తన పితరుల కొరకు చేసిన అద్భుతకార్యములను తన అంతరంగమందు జ్ఞాపకము చేసుకొని తన గతానుభవములో ఆయా కాలములయందు, సమయములందు తన అనుభవములను జాగ్రత్తగా నెమరువేసుకొని ఆదరణను పొందుటను గమనించగలము. కీర్తనాకారుడైన ఆసాపు అద్భుతాలను గూర్చి దివారాత్రలు తలంచుకుంటూ రాత్రి సమయములందు కీర్తనలు రచించి పాడేవాడు.

దేవుడు చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన ఎంతటి బలవంతుడో తెలుసుకొని వాటిని దాచిపెట్టకుండా తరతరములకూ తెలియజేయబడుచుండుటకు గాను హృదయంతరంగమందు గొప్ప భారము కలిగి స్తుతిచెల్లించుట యందు నిమగ్నమై యున్నవాడు.

"నా జనులారా! నా బోధకు చెవియొగ్గుడి. నా నోటి మాటకు చెవి యొగ్గుడి. నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను. మాకు తెలిసిన సంగతులను, మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. యెహోవా స్తోత్రార్హక్రియలను ఆయన బలమును ఆయన చెసిన ఆశ్చర్యకార్యములను దాచకుండా వాటిని వారి పిల్లలకు మేము చెపెదము. రాబోవు తరములో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును, మీరునూ దేవునియందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి, యదార్థహృదయులు కాక, దేవుని విషయమై స్థిరమైన మనస్సు లేనివారై తమ పితరులవలె తిరుగబడకయు, మూర్ఖతయు, తిరుగుబాటునుగల, ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును, ఆయన యాకోబు సంతతికి శాశనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము అనుగ్రహించెను. మన పితరులు తమ పుత్రులను దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను'' (కీర్తన 78:1-8)

దేవుని ఇశ్రాయేలు దేశమందు తన పితరులకు ఏమి ఆజ్ఞాపనించాడో, దాని కొరకు సాక్షిగా యుండుటకు యాకోబును స్థిరపరిచాడు. అదేమిటంటే "వారి పిల్లలకు తెలియజేయుట" (నీవు నీ యింట కూర్చుండునపుడు, త్రోవను నడుచునపుడును, పండుకొనునపుడు, లేచునపుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి... ద్వితీ. 11:19). ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడాయనుచూ వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి. యెహోవా ఈ మాట విని కోపగించెను. యాకోబు సంతతిని హరించివేయుటకు కోపము పుట్టెను (కీర్తన 78:19-21). దీనికి కారణం ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఏమి చేశారో మరిచిపోయారు? బండలో నండి ఆయన నీటి కాలువలను రప్పించెను. నదులవలె నీళ్ళు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారమునడుగుచూ తమ హృదయములలో దేవుని శోధించిరి'' (కీర్తన 78:11-18)

ఇశ్రాయేలు జనాంగమును బానిసత్వపు కోరల నుండి విమోచించుటకు వినియోగించిన దేవుని విధానము అద్భుతమైనది. 400 సంవత్సరముల బానిసత్వము నుండి వారిని విమోచించుటకు దేవుడు ఏయే అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేసియున్నాడో అవి తరతరములకూ తెలియజేయబడాలి. వాటియందొక కార్యమేదనగా ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చి, వాటి మధ్య ఆరిన నేలను చేసి, దానిగుండా ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతినుండి బయటికి రప్పించి, శతృశేషం లేకుండా ఆ సముద్రంలోనే హతమార్చుట. ఎంత అద్భుతం? ఇది దేవునికే సాధ్యం.

40 సంవత్సరములు అరణ్య ప్రయాణంలో లక్షలాది ప్రజలకు సమృద్ధియైన ఆహారం. జలమును ఇచ్చుచూ ఆయనే స్వయంగా వారి అవసములను తీర్చువానిగా మారిపోవడం. ఎంత ఆశ్చర్యం?

ఇటువంటి అద్భుత, ఆశ్చర్య క్రియలను మరచిపోతే వచ్చే నష్టం. '' యెహోవా కార్యములను వారు లక్ష్యపెట్టరు. ఆయన హస్తకృత్యములను వారు లక్ష్యపెట్టరు. కావున ఆయన వారిని వృద్ధిపరచక నిర్మూలనము చెయును'' (కీర్తన 28:5)

"మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించన సంగతులను చెప్పెదను'' (కీర్తన 78:3) అనే ఆసాపు వంటి హృదయం కలిగిన వారు దేవునికి కావాలి. అలాకాకుండా చెడుతనము చేయుచూ, హృదయ కాఠిన్యము కలిగిన వారిగా యుండుట వలన అనేకమంది వారి బిడ్డల యొక్క భవిష్యత్తునకు నాశనకారకులుగా మారుతున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పుము, వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు'' (సామెతలు 22:6)

యేసుక్రీస్తు ప్రభువు నీ జీవితంలో చేసిన అద్భుతం నిన్ను రక్షించి రూపాంతరపరచుచుండడం. ఈ అనుభవాలను నీలోనే దాచుకొనకుండా అనేకులతో పంచుకుంటూ ముందుకు సాగాలి. ఆగిపోకూడదు. ఆమేన్!

కనుక రాబోవు తరములవారిని సత్యమునందు స్థిరపచుట యందు శ్రద్ధవహించవలసిన బాధ్యత మనై ఉన్నది. దీని మూలముగా రానైయున్న తరములు అభివృద్ధి, ఆశీర్వాదము, అభ్యుదయములను వారి స్వంతం చేసుకొని వాటిని అనేక తరాలకు పంచిపెట్టుటలో భాగస్వాములు కాగలరు.

## వైయస్సార్ సి పి కృతజ్ఞతా కూడిక

*హైద్రాబాద్, 21 అక్టోబర్ :*




కుత్బుల్లాపూర్ 'వైయమ్ఎస్ హరీష్ ఫంక్షన్‌హాలు'లో వైయస్సార్ సిపి తరపున పార్టీ సీనియర్ నాయకులు బ్రదర్ కట్టా జాకబ్ రాజు ఛైర్మన్‌గా, నాగదేశి రవి కుమార్ కన్వీనర్‌గా కృతజ్ఞతా కూడిక ఏర్పాటు చేశారు. వైయస్ జగన్మోహన రెడ్డి విడుదల సందర్భాన ఏర్పాటు చేయబడిన ఈ కృతజ్ఞతా కూడికలో పార్టీ నాయకులు, కేడర్, క్రైస్తవనాయకులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. దేవుని వాక్యం చెప్పేందుకు శ్రీమతి బి.విమలారెడ్డి విచ్చేశారు. శ్రీనివాస నగర్ సీయోను ప్రార్థనా మందిర క్వయర్ బృందం వారిచే ఆరాధన జరిగింది. పాల్గొన్న ప్రముఖుల్లో రెవ.డా.బి.ఎల్.కృపానందం,డి.డి.,రెవ.గోడిశేఖర్ తదితరులున్నారు. ముఖ్య అతిధులుగా సినీనటులు, వైయస్సార్‌సిపి ప్రచార కమిటి అధ్యక్షులు విజయ చందర్, కృష్ణాజిల్లాకు





సంబంధించిన శ్రీమతి ఉప్పులేటి కల్పన, పార్టీకి సంబంధించిన భూషణ్ భవనం, పొలిటికల్ క్రిస్టియన్ జెఏసి కో-ఛైర్మన్ ఎడ్వర్డ్ సామ్యేలు, ఉడుముల లక్ష్మీనారాయణ రెడ్డి, నల్లా సూర్యప్రకాష్, కొలను శ్రీనివాస రెడ్డి, సురేష్‌రెడ్డి, అవిర్నేని శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు. వైయస్సార్ సిపికి జంట నగరాల్లో ఓ బలమైన వ్యక్తిగా, పార్టీ సీనియర్ నాయకులుగా బ్రదర్ కట్టా జాకబ్‌రాజు వ్యవహరిస్తున్నారు. అందర్నీ కలుపుకుపోతున్నారు. ప్రతి విధమైన కార్యక్రమాల్లో ఆయన ముందుండి క్యాడర్‌ని నడిపిస్తుంటారన్న బలమైన సాక్ష్యం కలిగున్నారు. రాబోవు రోజుల్లో వైయస్సార్‌సిపి తెలంగాణలో ఎలాంటి ప్రణాళికలతో ముందుకెళ్తుందో, ఎంత బలంగా దూసుకెళ్తుందో అందరికీ తేటతెల్ల మయ్యేట్లు చేస్తామంటున్నారు. పార్టీ మరింత బలపడేందుకు సైనికుల్లా తామెప్పుడూ సిద్దమేనంటారు బ్రదర్ కట్టా జాకబ్‌రాజు, వారి అనుయాయులు.



ట్రినిటీ లూథరన్ సంఘానికి సంబంధించి
విశాఖపట్టణ 4వ వార్డు అభ్యర్థిగా ఎన్నికైన
**శ్రీమతి ఎమ్.ఎ.ఎమ్ తాయారు(భాను)**గార్కి
**అభినందనలు!**
- సంఘస్తులు మరియు స్నేహితులు

**టిప్స్**

- తేనె ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే డబ్బాలో నాలుగు బియ్యం గింజలు వేస్తే సరిపోతుంది.
- అట్లు బాగా కరకరలాడుతూ రావాలంటే.. ఆ పిండిలో కాస్త పటికబెల్లం పొడి కలిపి చూడండి.



# 8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు!

బ్రదర్ పి. సునీల్

బేతని విద్యా సంస్థలు & లవ్-ఎన్-కేర్ మినిస్ట్రీస్
పి.యం.పాలెం, గ్రేటర్ విశాఖ-40.




## నూతన దంపతులకు శుభాశీస్సులు!

విశాఖ సిటిలోను, దేవరాపల్లి ప్రాంతంలోను సేవ చేస్తున్న పాస్టర్ బి.లాజర్ చిన్న కుమారుడు నిస్సి జిమ్మి బెన్‌హర్, సౌమ్యలు వివాహం చేసుకోబోతున్నారన్నది పాఠకులకు తెలిసిందే. స్థానిక 'క్వర్క్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి'లో వారి వివాహం బంధుమిత్రుల మధ్య జరిగింది. వారి వైవాహిక జీవితం ప్రభువుతోకూడి సాగాలని ఆహూతులు ప్రార్థించారు. పాఠకులను కూడా ప్రార్థించాలని కోరుతున్నారు ఆయా కుటుంబాలవారు.

సంఘ చరిత్ర

క్రీ.శ.1948లో స్థాపించబడి అప్రతిహతంగా కొనసాగుతూ...
నూతన రూపు సంతరించుకున్నదే విశాఖలోనున్న...

## 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చి'




టూకీగా...

నవంబర్ 26, క్రీ.శ. 1948లో ఓ సామాన్యమైనది ప్రారంభించబడింది. తదుపరి దినాలు గడుస్తున్న కొలదీ అనేకులకు వాక్యాన్ని అందిస్తూ ప్రభువులో బలపరుస్తూ ఎందరికో ఆశీర్వాదకరంగా మారింది. తద్వారా సంఘ నిర్మాణం బలపడుతూ పటిష్టమైందిగా రూపుదిద్దుకొంది. నేడు అదీ చాలదన్నట్లుగా మరింత విశాలంగా నిర్మాణం జరుపుకొంది. అందుకు సంఘస్తుల పాత్ర మమేకమైంది. అంతేనా! అంతే అయితే ఆ నిర్మాణం నేడొక చర్చ కాకపోయుండేది. నేడు ఎందరి చర్చలకో మూలకారణంగా ఆ సంఘనిర్మాణం నిలిచింది. అందుకు ముఖ్య కారణం సంఘానికి దశాబ్దాలుగా సేవలందిస్తున్న నాయకులు కారణమైతే, అందు ప్రత్యేకంగా చెప్పబడుతున్నవారు రెవ.ఎం.పి.సాల్మాన్ రాజు మరియు ప్రస్తుత నాయకులు.

ఇక విమర్శలా? వాటికి అంతేలేదు. ఆటంకాలా? చాలానే ఏర్పడ్డాయి. అయినా నిర్మాణం మున్ముందుకే సాగింది. ఈ నవంబర్ 26నే నూతన నిర్మాణాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రతి విమర్శ, ఆటంకాన్ని ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో సాగిన సంఘపెద్దలు, విశ్వాసుల కోరికను ప్రభువు సఫలం చేసారని, అందుకు సాక్ష్యమే మా సంఘ నిర్మాణమని వారెంతో సంతోషంగా చెబుతుంటారు. అందరికీ నాడు ఆహ్వానిస్తున్నామనీ 'క్రైస్తవనాడు'కు వారు చెప్పారు.

Serve by Love Upgrade by learning

INA THEOLOGICAL OPEN UNIVERSITY

Studies & Research AUTONOMOUS

ఐయన్ఏ తియొలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ

సికింద్రాబాద్ నందు INA యూనివర్సిటీ తరపున BD క్లాసులు జరుగుచున్నవి.

మీరే ప్రాంతం వారైనా నెలకి 'ఒకరోజు' క్లాసులకు హాజరైతే చాలును!

28 నెలల తర్వాత 'ప్రభుత్వ గుర్తింపు పొందిన' INA ఓపెన్ థియోలజికల్ యూనివర్సిటీ నుండి 'సర్టిఫికెట్' ఇవ్వబడుతుంది.

మీరు దైవసేవలో ఉన్నయెడల మీ సంఘాల్లో 'వివాహములు' చేయుటకు 'చట్టపరమైన' 'EPISCOPALIAN' ఆర్డినైజ్డ్ మినిస్టర్‌గా అధికారం కల్పించబడును.

అవసరత కల్గిన వారు వెంటనే సంప్రదించగలరు సెల్: 900039371

సికింద్రాబాద్ ఆఫీస్‌లో ప్రతి గురువారం:
8-3-101, 2nd బజార్, నిషూ టి.వి. వెనుకవైపు
రైల్వేస్టేషన్ రోడ్, సికిద్రాబాద్ - 500003.

మిగతా రోజుల్లో... తెనాలిలో :
10-93-6/1, అమరావతి ఫ్లాట్స్,
చెంచుపేట్, తెనాలి-2, గుంటూరు జిల్లా.



బిషప్ డా. జె. ప్రభుదాస్
సెల్ : 9000393710

## ప్రతియేటా జరిగే 3 రోజుల ఉపవాస ప్రార్థనలు..!

సంవత్సరంలో రెండుసార్లు అనగా మొదటి ఆరు నెలల్లో చివరిదైన జూన్‌లోను, తర్వాతి నెలల్లో నవంబర్‌లోను సంఘం ఉపవాస ప్రార్థనలు జరుపుతుంది. అందు అనేకమంది పాల్గొంటుంటారు. పరిసర ప్రాంతీయులెందరో పాల్గొంటున్నారు. ప్రభువు వారికి చేసిన కార్యాలను గురించి చర్చిస్తుంటారు. ఈ నెలలో 7,8,9 తేదీల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొని ఎందరో తమ సంతోషాన్ని వ్యక్త పరచారు. రోగుల కొరకు, ఆర్థిక ఇబ్బందులున్న వారి కొరకు, ఇతర సాధకబాధకాలున్నవారి కొరకు సంఘస్తులు ఇలా ప్రార్థించుట రివాజుగా మారుట ఆ ప్రాంతీయులకెంతో ఆదరణగా ఉందని వారు భావిస్తుంటారు. ఇదోమంచి సాక్ష్యంగా మా సంఘానికుందని విశ్వాసులు తమ ఆనందాన్ని వ్యక్త పరుస్తుంటారు.

# Greetings



**Dear Raju garu, Greetings in His matchless name, Jesus Christ! Congratulations for your news Letter, "Christavanaadu" has celebrating its 8th anniversary I am Brother G. Pradeep Kumar of INRI ministries from Hyderabad We pray God would lead and support all sources to continue more effectively Here I am attaching an article which I feel is needed to print and many to read Hope will print and feel free for any changes if you feel and let me know**

**G. Pradeep Kumar**
**INRI ministries, (Intercessory Network for Revival in India), Hyderabad.**

## విభజన తప్పదు...!

మొదటిపేజీ తరువాయి.......

వారు. అందువల్ల ఇక్కట్లకు గురైంది మాత్రం సామాన్యజనం. తీవ్ర ఇబ్బందులకు గురైంది మాత్రం రోజువారి జీతగాళ్లు, కూళీలు, ఉద్యోగస్తులకు సమ్మె కాలానికి సంబంధించి నష్టపోయేదారేలేదు. ఏదో రూపాన లబ్ది పొందుట గతంలో చూసాం.. ఇప్పుడూ అదే మాదిరి. మరి రోజువారి జీతాలు తీసుకునే వారు, కూళీల పరిస్థితిని ఆలోచించేదెవరు? వారిని ఆదుకునేదెవరు? నష్టం ఎవరు భరిస్తారు? ఉద్యోగస్తుల సమ్మె విరమణ జరిగింది. సమ్మెకాలంలో నష్టపోయినోళ్ల గురించి ఎవరూ మాట్లాడరు! ఎందుకు సమ్మెచేశారో ఎందుకు విరమించారో అందుకు సరైన కారణమేంటో ఎవరూ చెప్పరు. వారిని అడిగేవారేరి అన్నది దినసరి జీతగాళ్ల, కూళీల ప్రశ్న.

హైకమాండ్ మాటే మాకు శిరోధార్యం అన్న నాయకులేవెూ హైకమాండ్ నిర్ణయిస్తే దాన్ని వ్యతిరేకిస్తున్నారు. అది తప్పంటారు. ఈ జాడ్యం ఇతర పార్టీల్లోనూ ఉంది. పార్టీ రెండుగా చీలిపోయాయన్న విధంగా వారి ప్రవర్తనలుంటున్నాయి. పార్టీ అధినాయకులు తప్పుచేస్తే వ్యతిరేకిస్తే చాలా? ఆ పార్టీలోనే ఉంటూ దాన్నే వ్యతిరేకిస్తున్నాం అన్న సందేశం ప్రజలకు పంపితే ప్రజలకేం లాభం. కొందరు నాయకులైతే బఘ్రూన్లలా ప్రవర్తిస్తున్నారనీ వారిలో వారే విమర్శించుకొంటున్నారు. పార్టీల అధినాయకులు 'విభజన'తో మాకేం సంబంధంలేదు, వేం ఇచ్చేవారంగాము, ఇవ్వాలంటే అది కాంగ్రెస్ వారికే చెల్లు అన్నచందాన అప్పట్లో తప్పించుకునేవారు. తీరా కాంగ్రెస్ వారి నిర్ణయంతో అవాక్కయ్యారు. కేంద్రం తెలంగాణ ఇస్తుందని సీమంధ్ర నాయకులు ఊహించలేదన్నది నిజం. అనూహ్యంగా కాంగ్రెస్ జై తెలంగాణ అంది. సీమాంధ్ర నాయకుల్లో ఒకటే అలజడి. ముందు ఉద్యోగ సంఘాలను తద్వారా ప్రజల్లో కొందర్ని ఉద్యమానికి ఉసిగొల్పారన్నది ఇక్కడి అత్యధికులు నమ్ముతున్నారు. తుదకు ఆ ఉద్యోగ సంఘనాయకులే ఏకుమేకై రాజకీయ నాయకుల్ని వాగ్బాణాలతో హెచ్చరించే స్థితికి ఎదిగిపోయారు. ఇలా ఎవరికి తోచినట్లు వారు ప్రవర్తించి ప్రజలకు ఇక్కట్లు మిగిల్చారన్నది అటు తెలంగాణ, ఇటు సీమంధ్రలోనున్న అనేకులు భావిస్తున్నారు.

ఢిల్లీలో మాత్రం రాష్ట్ర విభజనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో తెలంగాణ తప్పదు. సీమాంధ్రకు కావాల్సిన వాటన్నిటిని అడిగి పొందేందుకు ఇదే తగిన సమయం. అది కాదన్నట్లు ప్రవర్తిస్తే భవిష్యత్తు తరాలు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. నాయకులు ఈ రోజుంటారు.. కలకాలం ప్రజల హృదయాల్లో ఉండాలంటే నిబద్ధతతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలి. అందుకు తగిన తరుణమిదే. తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర అంటు ఈ రాష్ట్రంలో నాయకులు మాట్లాడ్డం మొదలెట్టినప్పట్నుంచే రాష్ట్రం మూడు సంస్కృతులుగా వీడిపోయింది. ఇప్పుడు కొత్తగా వీడేదేముందన్న వారూ లేకపోలేదు. అలాగే ఇకపైనైనా ఇక్కడున్నవారి పెట్టుబడులు ఇక్కడి ఇక్కడి ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగపడతాయన్న ఆశాభావం కలిగున్నవారూ ఎక్కువగానే ఉన్నారు. ఇంకా గొడవలు పెంచుకుంటూ ద్వేషించుకుంటుంటే తెలుగువారు తెలుగువారికి విరోధులుగా మారి మన ఔనత్యానికే భంగం కలుగుతుందేమోనన్న బెంగకూడా ఇక్కడనేకుల్లో ఉంది. హైద్రాబాద్‌పై ఉన్న కాన్సంట్రేషన్ మిగతా తెలంగాణ జిల్లాలపై ఇక్కడి నాయకులకు లేకపోవుటవల్లే పరిస్థితులు ఇలా దాపురించాయని బాధపడేవారి సంఖ్య లెక్కకు మించే ఉన్నారిక్కడ. ఇకపైనైనా జరగాల్సిందాన్ని సక్రమంగా జరిగేట్లు చూస్తేచాలు.. అందుకు మా ప్రార్థనాసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నది రాష్ట్రవ్యాప్తంగానున్న అత్యధికుల క్రైస్తవుల విన్నపం. అందుకై వారు ప్రార్థిస్తున్నామంటున్నారు. మన రాష్ట్రపరిస్థితులు ఇకపై చక్కబడేట్లు చేయుటలో మన ప్రార్థనలే ఓ బలమైనవిగా మారాలన్నది క్రైస్తవుల ఆశ. ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవున్నే మనం కలిగున్నాం. అట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తూ ప్రార్థిస్తున్నాం.... **ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

(మరింత విశ్లేషణ తదుపరి పేపరులో)



8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు

శుభాకాంక్షలు

**రెవ.డా.పి.యేసుపాదం**

**లవ్.ఎన్.కేర్ మినిస్ట్రీస్**


**గ్రేటర్ విశాఖ-40.**

# విమోచన పండుగలు

**7-11 అక్టోబర్, విశాఖపట్నం :** బెతెస్థా మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ పరమానందం, ఆయన కుమారులైన బ్రదర్ ఎలీషా ఆనంద్, బ్రదర్ శ్యామ్ ఆనంద్‌లు విమోచన పండుగలు జరిపారు. ప్రతియేటా వారు ఈ సభలు జరుపుతున్నారు. తూ.గో.జిల్లా, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఎందరో కాపర్లు, విశ్వాసులు ఇందు పాల్గొంటుంటారు. ఏర్పాట్లను సక్రమంగా నిర్వహిస్తూ సభలు జరుపుట ఒక ఎత్తైతే.. ప్రతియేటా అనేకులకు ఈ సభల్లో 'బాప్తిస్మాలు' ఇచ్చుట మరో ఎత్తు. సభలు, అనంతరం బాప్తిస్మాలు ఇచ్చుట విశాఖలో ఇక్కడే చూడగలం. అలా నిర్వహిస్తున్న పాస్టర్ పరమానందం మరియు వారి కుటుంబీకులు అనేకులకు మాదిరిగానున్నారని స్థానికులు చెబుతుంటారు.



పాస్టర్ పరమానందం



బ్రదర్ ఎలీషా ఆనంద్



బ్రదర్ శ్యామ్ ఆనంద్



## ప్రముఖ పాస్టరు శివలాజరస్ తల్లి శ్రీమతి నాగరత్నమ్మ రెండో జ్ఞాపకార్థ కూడిక





విశాఖపట్నం : పాస్టరు శివలాజరస్ పాఠకులకు పరిచయస్థులే. ఆయన తల్లి రెండేళ్ల క్రితం ప్రభువునందు నిద్రించారన్నదీ తెలిసిందే. ఆ సందర్భం ఈసారి ఆదివారం కుదిరింది. సంఘస్తులకు బలమైన వాక్యంతోబాటు విందు ఏర్పాటు చేసారు పాస్టర్ శివలాజరస్. 'క్రైస్తవనాడు' ఎడిటర్ కుటుంబం నాటి కార్యక్రమానికి హాజరయ్యారు. పాస్టర్ శివలాజరస్ వాక్యం. చెప్పాలని ఎడిటర్‌ను కోరారు. ఎడిటర్ అందుకు అంగీకరించారు. వాక్యమందించారు. పాస్టర్ శివలాజరస్ దంపతులు వాక్యాసక్తిపరులు. అందుకు తగ్గట్టుగానే వారిచే నడిపింపబడుతున్న సియోను సంఘస్తులు ఉన్నారు. ప్రతివారం లోతైన విషయాలు వారికి బోధిస్తుంటారు పాస్టర్ శివశంకర్ లాజరస్. అందుకోసం ఆయన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజుతో ఎన్నో సార్లు బేటీ అవుతుంటారు. అనేక విషయాలను గురించి అడుగుతు చిర్చిస్తుంటారు. ప్రతి విషయం వాక్యాను సారమా కాదాయని బేరీజు వేసుకుని చూచుకొనుటలో పాస్టర్ శివలాజరస్ దిట్టని ఆయన్నెరిగిన వారంటారు. రాష్ట్ర వ్యాప్తంగాను, దేశంలోను బలంగా వాడబడుతున్నారు.



గతంలో విదేశాల్లోను వాక్యమందించారు పాస్టర్ శివలాజరస్. మున్ముందు కూడా మరింతగా ఆయన వాడబడాలని ప్రార్థిస్తుంటారు వారందరూ. వాక్యంలోను, సహకరించుటలోను ముందుంటారు పాస్టర్ శివలాజరస్. అందుకు తగ్గట్లుగానే ఆయన శ్రీమతి పిల్లలు, బంధువుల ఆలనా పాలనా చూస్తూ అందరిని కలుపుకుపోతుంటారు మా పాస్టరమ్మ అంటారు ఆ సంఘస్తులు.

8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు

## అభినందనలు.. ఆశీస్సులు



ఏడు వసంతాలు దాటి ప్రభువు మహా కృపచేత ముందుకు కొనసాగుతున్న 'క్రైస్తవనాడు' పక్షపత్రికను బట్టి నిండు హృదయంతో కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాము. ఇంకను రాబోవు సంవత్సరములలో అనేకులకు ఆశీర్వాదకరంగా దేవుని మహిమార్థం విజయవంతంగా నడిపించబడాలని ఆశిస్తూ... ప్రార్థిస్తున్నాము. 'క్రైస్తవనాడు' కుటుంబానికి మా అభినందనలు తెలియజేస్తూ...

**రెవ.డా.దేవదాస్,సరోజిని దంపతులు**

-క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్, అచ్యుతాపురం, గ్రేటర్ విశాఖ.

## 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు

'క్రైస్తవనాడు' పేపరు నాకు గత 6 సంవత్సరాలుగా పరిచయం. ఎడిటర్ కనకరాజుగారి ఆధ్వర్యంలో నడిపించబడుతున్న 'క్రైస్తవనాడు'లో విడుదల అవుతున్న ప్రతీ ఆర్టికల్ క్రైస్తవ సమాజానికే కాకుండా క్రైస్తవేతరులను కూడా ఆలోచింపజేస్తుంది. నిర్మొహమాటంగా, విమర్శనాత్మకంగా, ముఖస్తుతి లేకుండా ఎంత గొప్ప సేవకుని విషయాల్లోనైనా, క్రైస్తవ ఆచార సాంప్రదాయ విషయాల్లోనైనా, 'చాకిరేవు' శీర్షికలో ఉతకడం పేపరుకే హైలెట్. అంతేకాదు 'దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం', 'ఎడిటోరియల్ 'లు వాస్తవానికి దగ్గర ఉంటాయని చెప్పడానికి సందేహం లేదు. ప్రతీ ఆర్టికల్ ఓ ప్రత్యేకమైన సందేశమే అని చెప్పకతప్పదు.



7 సం॥రాలు సంపూర్ణమై నిరాటంకంగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక క్రైస్తవ ఆత్మీయ పేపరు 'క్రైస్తవనాడు' మరిన్ని సంవత్సరాలు అనేకులకు మేలుకరంగా, పాఠకులకు, క్రైస్తవ సమాజానికి ఆశీర్వాదకరంగా, ప్రభువును మహిమపరచేదిగా ఉండాలని ఆశిస్తూ...

**మీ సహోదరుడు, దైవజనుడు పాస్టర్ వి. ప్రభు కుమార్**

**పెనూయేల్ పవర్ మినిస్ట్రీ వ్యవస్థాపక అధ్యక్షులు**

**విశాఖపట్నం / హైద్రాబాద్**

లోకోక్తులు

➤ ఆలోచనకు కార్యరూపం ఇవ్వడం ప్రధానం. లేదంటే ఆలోచన ఆలోచనలాగే మిగిలిపోతుంది. - బుద్ధుడు

➤ ఒక వ్యక్తి గుణగణాలను పరిశీలించాలనుకుంటే అతనికి అధికారం ఇచ్చి చూడండి - జాన్సన్




# INA థియోలాజికల్ యూనివర్సిటీ (హైద్రాబాద్) వారిచే
# విశాఖలో 'బేచలర్ ఆఫ్ డివినిటీ' డిగ్రీల ప్రధానం!




బిషప్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో విశాఖ వేదికగా INA యూనివర్సిటీ వారు 'బేచలర్ ఆఫ్ డివినిటీ' డిగ్రీలు ప్రధానం చేసారు. 'విశాఖపట్నం' స్టడీ సెంటర్, (2011-2013) ఫస్ట్ బ్యాచ్ కూడా అందు ఉంది. విశాఖలో యూనివర్సిటీకి సంబంధించిన కార్యకలాపాలు రెవ.ఎల్.శామ్యూల్ పర్యవేక్షిస్తున్నారు. నాటి కార్యక్రమం ఆద్యంతం ఆయనే చూచుకున్నారు. డిగ్రీలు తీసుకున్న వారిని బలపరుస్తూ విశాఖలోనున్న బిషప్ ఇ.సుధాకర్ కొన్ని హెచ్చరికలూ చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఉదయం జరగాల్సిన కార్యక్రమాన్ని మధ్యాహ్నం నుంచి నిర్వహించారు. బైబిలు డిగ్రీలయందు నేడు కాపర్లకున్న ఆసక్తి ఈ కార్యక్రమం ద్వారా మరింత బహిర్గతమైంది. ఈ సర్టిఫికేట్లతోబాటు మ్యారేజి లైసెన్సులను సహితం యూనివర్సిటి కాపర్లకు అందజేస్తుందని తెలిస్తోంది. అందుకు సంబంధించిన అడ్వర్టైజ్‌మెంట్ ఇదే పేపర్లో ఇవ్వడమైంది. మరిన్ని వివరాలకు ఆసక్తిగలవారు అది చూడొచ్చు.





**8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు.**
**ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజుకు వారి కుటుంబానికి అభినందనలు**




**8వ, సంవత్సరంలో ప్రవేశించిన**
**'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు.**
**- సామ్యూల్ నానాజి & ఫ్యామిలీ,**
**నానాజి యాడ్స్, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.2, క్రాంతి అపార్ట్‌మెంట్, బీసెంట్ రోడ్, విజయవాడ.**

(6వ పేజీ తరువాయి)

**అన్నిసార్లు చదివాం, ఇన్ని సార్లు చదివాం అన్ని నెంబర్లు చెప్పకుంటే ప్రయోజనం లేదని లేదని గ్రహించండి. అలా చెప్పుకున్నంతమాత్రన దేవుని (వాక్యం)లో ఎవరూ ఎదగలేరు! ఘనులవలేరు!! చదివిన లేఖన భాగాలను బైబిల్లోనే గల అందుకు సంబంధించిన భాగాలతో జతచేసుకొంటూ సంపూర్ణంగా భావం బయల్పడేవరకు పరిశీలించాలి. అపుడే ఆయా విషయాల్లోగల దేవుని ఉద్దేశాలు 'ఎవరికైనా' సుళువుగానే అర్థమౌతాయి.**

ఆయన కాడి ఎంతో సుళువని ప్రభువే చెప్పారు. లేఖనాలు ఎవరో కొందరికే అర్థమౌతాయి, దానికెంతో పెద్ద చదువుండాలి, బోధకులంతా గొప్పోళ్లు, వారికే అర్థమౌతాయి అన్న భ్రమలో ఎవరూ ఉండక్కర్లేదు. **దేవుని వాక్యం అందరిది.** అది చదివితే కాదు గాని గ్రహించుటకు పరిశీలిస్తూ శ్రమిస్తే అట్టి వారందరికి అర్థమౌతాయి. ఎందుకంటే వారు 'వివేకం' కలిగి దేవుని (వాక్యాన్ని) వెతుకువారని దేవునికి తెలుసు. అందుకు అవసరమైన పరలోక జ్ఞానాన్ని ఆయన తన 'పరిశుద్ధాత్మ' ద్వారా వారందరికీ బయల్పరుస్తూనే ఉంటారు. **లోకంలో ఎవర్నో గొప్పవారని తలంచి మీరెందుకూ పనికిరానివారన్న ఆలోచనలో జీవించకండి.** మీలో అట్టి వారుంటే కనీసం ఇది చదివినప్పటినుండైనా లేఖనాలను 'గ్రహించాలని' నేను మరెక్కువగా కోరుతున్నాను. అపుడు దేవుడే(వాక్యమే) గొప్పజేస్తారు. అనేకుల జీవిత సాక్ష్యమే అందుకు నిదర్శనం.

★ **జనసమూహములును పిలిచి - మీరు విని 'గ్రహించుడి'** యేసుక్రీస్తు పలికిన లేఖనాన్నే పైన మీరు చదివారు. కాబట్టి విన్నదైనా చదివినదైనా గ్రమించుట ముఖ్యమన్నది మనమెరగాలి. అదే వరవడిలో తన శిష్యులు అక్కడి సందర్భాన్నిబట్టి చెప్పబడిన ఉపమానాన్ని గూర్చి వివరించమని ఆయన్ని అడిగితే, ప్రభువు వారిని **మీరును ఇంతవరకు అవివేకులైయున్నారా?** అన్నట్లును చదవగలం. కాబట్టి గ్రహించని ప్రతివారూ అవివేకులే. దేవుని (వాక్యాన్ని) వెతకాలంటే వివేకులై ఉండాలంటోంది దేవుని గ్రంథం. ★ **'వివేకియై' దేవుని వెదకువాడు కలడేమో అని యెహోవా ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను.** కాబట్టి క్రైస్తవులైన వారందరూ తమకున్న అవకాశాలను, పరిధులనుబట్టి దేవుని (వాక్యాన్ని) ఎరుగుటకిష్టపడాలి. దేవుని దృష్టిలో అందరూ సమానులే! తరతమబేధాలు మనలోనే. దేవుని వెదకుటయందు ఆసక్తి కన్పరిస్తే అదే మనల్ని ఘనపరుస్తుందనుట నమ్మదగింది. 'నర'లోకంలో మనకు కుటుంబస్థుల్ని దేవుడిస్తే... 'పర'లోక దేవుని కుటుంబాన్ని కూర్చే భాగ్యాన్ని దేవుడు మనకిక్కడిచ్చారు. అందుకు ' దేవునికి స్తోత్రము'. మనకివ్వబడిన అట్టి ధన్యతను లోకంలో జీవించేంత వరకూ కాపాడుకొనేందుకు అహర్నిశలు శ్రమించాలి. అందకు తగ్గ సహాయం పొందేట్లు దేవుని వేడాలి. **- ఆమెన్.**

# రెవ.డా.వి.రంగరాజు
# రియల్ ఎస్టేట్ వ్యాపారం?!



రియల్ ఎస్టేట్ వ్యాపారం తరహాలో చర్చి నిర్మాణం పేరుతో రెవ.డా.వి.రంగరాజు విశ్వాసుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారా? ఈ విషయంలో బైబిలు ఏం చెబుతోంది అంటూ ఎందరో అడుగుతున్నారు. అందుకు సంబంధించిన వివరణ 'క్రైస్తవనాడు' తదుపరి పేపర్లలో ఇవ్వనుంది. చదవండి! సత్యాసత్యాలేంటో ఎరగండి!! అనేకులతో పంచుకోండి!!! - **బ్రదర్ వైకెయార్**

ప్రతిస్పందన: గత 'క్రైస్తవనాడు' పేపర్లలో ప్రచురించబడిన పై ముందస్తు ప్రకటన ప్రకంపనలే సృష్టించిందని తెలుస్తోంది! ఎందరో స్పందించారు. అందు రెవ.డా.రంగరాజు మరియు వారిని అభిమానించే వారు ఉన్నారు. మాకు పంపబడిన ఈమెయిల్‌లో గల అంశాలపై 'వాక్యానుసారంగా' ప్రతిస్పందిస్తాం. 'వారి' వాదనపై కూడా వివరణ తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. పాఠకులు అన్నీ చదివి సత్యాసత్యాలేంటో ఎరగాలని కోరుతున్నాం.

# AICC తరపున విజయవాడలో...'గ్రాండ్ క్రిస్మస్' ప్లానింగ్



రెవ.రత్నం ఫ్రాన్సిస్ రెవ.గేరా హనోక్ రెవ.ప్రభాకర్

*విజయవాడ, నవంబర్ 7 : ప్రత్యేక ప్రతినిధి రెవ.రత్నం ఫ్రాన్సిస్.*

పాస్టర్ జోసఫ్ డానియల్ చర్చిలో 'అసోషియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్' సమావేశం జరిగింది. పాస్టర్ జె.మార్తాండరావు ప్రార్థనతో ప్రారంభమైంది. రెవ.బి.విజయ కుమార్, రత్నం ఫ్రాన్సిస్, జి.దానియేలు ఆత్మీయ గీతాలు పాడారు. నిర్వహణ బాధ్యత రెవ.కంచుమర్తి బెన్‌హాం క్రమంలో జరిపారు. వాక్యోపదేశం పాస్టర్ జంగం యేసుదాసు చేసారు. అనంతరం ఈ డిసెంబర్ 3న జరపబోయే 'గ్రాండ్ క్రిస్మస్' ఏర్పాట్ల విషయమై చర్చించారు. 'గ్రాండ్ క్రిస్మస్'కు డా.జాన్‌వెస్లీ (రాజమండ్రి), రెవ.ఎ.విశ్వప్రసాద్(విజయవాడ) ముఖ్య ప్రసంగీకులుగా వస్తున్నారు. ఏర్పాట్లను గురించి ఎఐసిసి ప్రెసిడెంట్ గెరా హానోక్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందుకు సంబంధించి పాస్టర్లు తుమ్మల సత్యం, ప్రభాకర్, ఇటికెల స్టీఫెన్, రాజు బీర, యరమాల సంసోను, ధర్మనాయక్ తదితర ముఖ్యులతో చర్చలు జరిపారు. సూచనలు తీసుకున్నారు. సుమారు 46మంది వరకు హాజరయ్యారు. ప్రేమవిందుతో నాటి కార్యక్రమం ముగిసింది.

# ఓ నాయకుడు నిద్రించి నాలుగేండ్లయ్యాయా?!



2009 లో... ('క్రైస్తవనాడు'ఫైల్ ఫోటో)



ముఖ్య ప్రసంగీకులు రెవ.కుమార్



కాపర్లు/విశ్వాసులు



రెవ.డా.డేవిడ్‌కిరణ్ కుమార్

అక్టోబర్ 17, అడ్డరోడ్డు, విశాఖజిల్లా : సీనియర్ పాస్టర్ మరియు క్రైస్తవ నాయకులు రెవ.బి.జె.వి.ప్రసాద్ జ్ఞాపకార్థ కూడిక స్థానిక 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చి'లో జరిగింది. గతనెలలో 30 ఏండ్లయిన సందర్భంగా స్థానిక కాపర్లు, నాయకులు, విశ్వాసులు రెవ.బి.జె.వి.ప్రసాద్ చేసిన సేవల్ని గుర్తుచేసుకున్నారు. ఈ నెలలో ఆయన నాలుగవ జ్ఞాపకార్థ కూడికనూ జరిపారు. దీన్ని జ్ఞాపకార్థ కూడికగా గాక సువార్త సభలుగా నిర్వహించారు. ఇది రెవ.బి.జె.వి.ప్రసాద్ మా అందరికీ చూపిన బాట అన్నారు. ఆయన బ్రతికున్న రోజుల్లో సువార్తకే ప్రాముఖ్యత నిచ్చేవారన్నారు. అందువల్లే ఇప్పుడాయనలేకున్నా ఆయన ప్రభువునందు నిద్రించిన రోజు మూడు రోజులుగా సభలు నిర్వహిస్తున్నామని స్థానిక కాపర్లు, విశ్వాసులు చెబుతున్నారు. ఈ విధంగానైనా ఆయన అభీష్టాన్నేగాక ప్రభువు చెప్పిందాన్నీ నెరవేర్చుటలో మేమెంతో సంతోషిస్తున్నామన్నారు.

ఆయన చూపిన బాటలో రెవ.డా.బి.డి.కిరణ్ కుమార్ సంఘస్తులను, స్థానిక కాపర్లను నడిపిస్తూ సేవను మున్ముందుకు తీసుకెళ్తున్నారని చెబుతుంటారు. ముప్పై ఏండ్ల క్రితం రెవ.బి.జె.వి.ప్రసాద్ దంపతుల కన్నీటి ప్రార్థనల ద్వారా ప్రారంభమైన సేవ నేటికీ ఇలా వర్ధిల్లుట మాకు కొంత ఆశ్చర్యం కల్గిస్తుందటున్నారు. అందుక్కారణం... ఆయనకున్న ఏకైక కుమారుడు రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ ఉన్నత చదువు చదివినవారు. ఆయన శ్రీమతి ఉన్నతోద్యోగిని, హైద్రాబాద్‌లో ఉద్యోగం. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు మాత్రం 'సేవ' పై దృష్టిపెడతారు? కాని, తలిదండ్రుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రభువు అప్పగించిన పనియే 'ఉత్తమమైనది' అని డా.డేవిడ్ కిరణ్ భావించారు. అదే మాకాశ్చర్యం కల్గించిన సంగతని ఆయనతో మమేకమై 'పరిచర్యలు' చేస్తున్న అనేకుల సాక్ష్యమిస్తుంటారు.

సీనియర్ పాస్టర్ మరియు క్రైస్తవనాయకులు రెవ.బి.జె.వి.ప్రసాద్‌లేని లోటును కన్పడనీయక సేవలో ఎందరికో సహకారులుగా ఉంటున్న డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ ఎంతైనా అభినందనీయులన్నది తోటి కాపర్లు, స్థానిక నాయకుల సాక్ష్యం. రోబోవు రోజుల్లో సేవ మరింత విస్తరించే విధంగా డా.బి.డేవిడ్ కిరణ్ ఎన్నో ప్రణాళికలతో ఉన్నారు. తన దగ్గరకొచ్చే వారిపట్ల నేనేం చేయాలి? ఏం చేస్తే బాగుంటుంది? తద్వారా వారెంత బలపడి సేవలో ముందుకెళ్లగలరు? అన్న ఆలోచనలే కలిగుంటారని, అందుకు తగ్గ సహాయం వారికి చేస్తుంటారని ఆయన్ని గురించి చెబుతారు. అందుకు సహకారం ఆయన తల్లి శ్రీమతి అమ్మాజీ ప్రసాద్ ప్రార్థనలేనంటారు. ఆ విధంగానే ఆయన చెల్లెళ్లు, బావలు, మేనత్తలు, మేన మామలు ఆయనకు ప్రార్థనా పూర్వక సహకారాలందిస్తుంటారు.

సీనియర్ పాస్టర్ బి.జె.వి.ప్రసాద్ కుటుంబీకులు ఉన్నత చదువరులే. అంతేగాక అందు అత్యధికులు ప్రభుసేవా పరిచారకులేనన్నది ఆయా ప్రాంతాల్లోనున్న వారందరికీ తెలిసిన సంగతే. నాటి కూటమికి 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు దంపతులు వెళ్లారు. ఆయనకు సీనియర్ పాస్టర్ లేటు రెవ.బి.జె.వి.ప్రసాద్ అంటే ఎంతో అభిమానమన్న సంగతి పాఠకులకు విదితమే! రెవ.బి.జె.వి.ప్రసాద్ స్థాపించి విడిచి వెళ్లిన పరిచర్యలు, మరియు వారి కుటుంబం కోసం ప్రార్థించే వారెందరో! అదే వారి సేవకు ఆలంబన. అట్టి సేవకులను, నాయకులను ఆయత్త పరచి ప్రభుసన్నిధికేగిన రెవ.బి.జె.వి.ప్రసాద్ జరుగుతున్న సేవల ద్వారా అందర్నీ పలకరిస్తూనే ఉన్నారు.. ఉంటారు!

(ముఖ్య ప్రసంగీకులు రెవ.కుమార్ మాట్లాడుతూ.. బి.జె.వి.ప్రసాద్ మరణించిన తర్వాత ఆయన ముఖమెంతో సౌమ్యంగా కన్పరిచిందన్నారు. అందుకు సాక్ష్యార్థంగానే ఆ ఫోటో మొదటి పేజీలో ఇచ్చాం. -ఎడిటర్)

## రెవ.డా.వి.రంగరాజు ముఖ్య ప్రసంగీకులుగా

## ప్రవచన ప్రభురాకడ సభలు

గతనెలలో విశాఖలో రెవ.డా.వి.రంగరాజు ముఖ్యప్రసంగీకులుగా సభలు జరిగాయి. స్థానిక దివంగత నాయకులు రెవ.జార్జిరాజు కుటుంబబీకులు నిర్వాహకులుగా వ్యవహరించారు. స్థానిక ఐపిసి చర్చిలో సభలు ఉదయం, సాయంత్రం వేళల్లో జరిగాయి. స్థానిక కాపర్లు, ఇతర ప్రాంత విశ్వాసులూ పాల్గొన్నారు.





రెవ.రంగరాజు బోధలకు విశ్వాసుల స్పందన బాగుంది. ఆయన ఉదయకాల ప్రసంగానికి ఓ రోజు రాలేకపోయారు. ఆనాడు స్థానిక పాస్టర్లే బోధించారని తెలుస్తోంది. 'హెబ్రోను హీస్ ఆఫ్ వర్షిప్' చర్చికి సంబంధించి డా.జాన్ సుధాకర్ దంపతులు, పాస్టర్ రాయ్ థియోఫిలస్ నిర్వాహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## స్వాగతాంజలి

8వ, వసంతాన అడుగిడింది – మన 'క్రైస్తవనాడు'
నాడు – నేడు – ఏనాడు తరగని ఆత్మావేశం.
ఆత్మానందం – ఉరకలేస్తుంది నీలో! –అందులకే
నా స్వాగతాంజలి నీకు
అలుపెరుగని – నీ పయనంలో అడుగడుగునా వాక్యామృత ఘోషలే
ఒకింత ఖేదం – ఒకింత మోదం
ఒకింత ఖండన – ఒకింత సత్యసూక్తి
ఏమని వర్ణింపగలను? – అందులకే –
నా హృదయాంజలి నీకు
నియమబద్ధతతో వాలుతుంది – తలవాకిట
నిష్కర్శగా – వెల్లడిస్తుంది – మనోభావాల్ని
నిర్మోహమాటంగా – ఉటంకిస్తుంది – తప్పుడు బోధల్ని
దుర్బోధకుల – భరతం – పడుతుంది – నిర్భయంగా –
ఇలాగే – విజయపథాన నడవాలని కోరుతూ – నా హార్దిక శుభాకాంక్షలు నీకు.



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు 'స్వాగతాంజలి'

లోకోక్తులు :
➤ ఆత్మ విశ్వాసం మంచిదేగాని, అది శృతిమించితే సమస్యే - గాంధీజీ.
➤ నిరాశావాదం పిరికితనానికి వేసుకొనే ముసుగు. - హిట్లర్.


2013 - 2014 అడ్మిషన్లు జరుగుచున్నవి

The fear of the Lord is the beginning of wisdom...

St. Luke's School of Nursing - Estd. 1988
Course offered : General Nursing & Midwifery (Female)
Duration : 3 years
Medium : English
Age : 17-35 years (relaxation of 3 years in case of SC & ST applicants) candidate should be medically fit.
# Daspalla Hills, Visakhapatnam-3

St. Luke's College of Nursing - Estd. 2004
Course offered : B.Sc Nursing (Female)
Duration : 4 years
Medium : English
Eligibility : A pass in Intermediate/10+2 (with Physics, Chemistry and Biology as optional subjects)/ Inter Vocational Nursing or Inter MPHW (F) with 45% in (PCBE)
Age : 17-35 years (relaxation of 3 years in case of SC & ST applicants) candidate should be medically fit.
# Daspalla Hills, Visakhapatnam-3

Smt. Vijaya Luke College of Nursing - Estd. 2006
Courses Offered B. Sc Nursing - 4 Years (Male and Female)
Eligibility : A pass in Intermediate or 10+2 (with Physics Chemistry & Biology)
Inter MPHW(F) with 45% in (PCBE)
Age limit : 17-35 years
(relaxation of 3 years in case of SC & ST applicants)
# 30-12-13, Ranga Street, Dabagardens, Visakhapatnam - 20



"Refresh your Mind and Soul"
Learn Western Music
@ St. Luke's College of Music & Audio Production
Courses Offered in : Western Vocals, Piano, Guitar Drums, Western Violin, Flute, Sitar, World Percussion, Keyboard programming and Audio production.
Duration : 45 days, 3 & 6 months, 1 year & above. Production Top Class Singers, Musicians, Keyboard Programmers & Recording Engineers from the past 20 yrs. & promoting them to TV & Film industry.
St. Luke's Studio : Plot 22, Daspalla Hills, Pandhimetta Jn., Visakhaptnam-3
Call us @ 9666153769, 9848391375, 9989933222 Email: ashluke05@gmail.com



ఫౌండర్ : రెవ.డా.ఎమ్.పీటర్సన్ లూక్
*M.S., M.T., PhD (USA)*

నర్సింగ్ విద్య... పరిచర్యలకు మారు రూపం!
దానికి ఆధ్యాత్మికత తోడైతే.... ఓ ఫ్లొరెన్స్ నైటింగేల్..
ఓ మథర్ థెరిసా.. ఇంకా..ఇంకా.. ఎందరో...!!
అందుకు సాక్ష్యంగా.. రెవ.డా.పీటర్సన్ లూక్
స్థాపించిన విశాఖలోనున్న ఆణిముత్యాలే...

# సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యా సంస్థలు..!






సంఘారాధనలో ఆధ్యాత్మికంగా, సామాజికంగా బలపరుస్తున్న
కాలేజీ కరస్పాండెంట్ బ్రదర్ ప్రీతం లూక్,



సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యా సంస్థలను గురించి రాష్ట్రాలు దాటి ఉన్న పాఠకులకు తద్వారా అనేకులకు పరిచయమే. 'సిల్వర్ జూబ్లీ' సంవత్సరంలో ప్రవేశించిన ఈ సంస్థలు అనూహ్య రీతిన ముమ్ముందుకు సాగుతున్నాయి. అందుక్కారణం... ఫౌండర్ రెవ.డా.పీటర్సన్ లూక్ అని విశాఖ జిల్లాలోనేగాక ఆయన్నెరిగున్న ఇతర జిల్లాల వారూ ఠక్కున చెబుతారు. ఇప్పుడాయనలేకున్నా ఆయన శ్రీమతి విజయా లూక్ మరియు కుమారులు, కుమార్తెలు, అల్లుడు ప్రసాద్ తదితరులు ఆయన లేని లోటు కన్పడనీయరని వారినెరిగిన వారు చెబుతుంటారు.




## ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో....!

విద్యార్థినులకు చదువుతోబాటు ప్రముఖ ఆస్పత్రుల్లో ప్రాక్టికల్‌గా శిక్షణ ఇస్తాయి నర్సింగ్ కాలేజీలు. 'సెయింట్ లూక్స్ నర్సింగ్' విద్యా సంస్థల్లో చదివే వారికి వాటితోబాటు అనేక ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని పుష్కలంగా కల్పిస్తున్నారు. అందుకు యాజమాన్యం వారికిగల ఆధ్యాత్మిక, సామాజిక చింతనే కారణం. ఎక్కడా ఏ విధమైన పొరబాట్లకు తావీయని వైఖరి కన్పరుచుటలో వారు కాసింత కఠినంగానే ఉంటారని వారిని అతి దగ్గరగా ఎరిగిన వారు చెబుతుంటారు. వ్యవస్థాపకులైన రెవ.డా.పీటర్సన్ లూక్ ఉంచిపోయిన అడుగుజాడలే వారిని అలా నిబద్ధతగా నడుపుతున్నాయనీ అంటుంటారు. ఆ అడుగుజాడలు ప్రభువైన యేసుక్రీస్తు నేర్పినవి మరి! అందుకే వారి కంత ఆసక్తి.

## ప్రామిస్డ్‌ల్యాండ్..!

'సెయింట్ లూక్స్ నర్సింగ్ కాలేజీ'ల ద్వారా జరిగే సేవలు విస్తృత పరచే ప్రణాళికకు ఆలంబనగా నిలిచిందే ఈ 'ప్రామిస్డ్‌ల్యాండ్'! ఇందు నర్సింగ్, ఫార్మా విద్యలతోబాటు ఆధ్యాత్మికంగాను, సామాజికంగాను బలపరచేందుకు సకల సదుపాయాలు కల్పించనున్నారు.




## సంస్థల ద్వారా జరిగే సేవలకు సాక్ష్యాలే ఈ చిత్రాలు....

ర్యాలీలో...





క్రిస్మస్ సంబరాల్లో...





స్వాతంత్ర్య దినోత్సవంలో...





రోగులకు పండ్లపంపిణీ, ప్రార్థనల్లో...





ఇంటింటికి వైద్యం & మెడికల్ క్యాంపుల్లో...





అకాడమిక్ ప్రోగ్రాంలో...





సహాయ సహకారాల్లో...






ప్లాంటేషన్‌లో...







Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20